విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం 22, మార్చి 2024 | 8 పేజీలు

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు : ఎస్పీ

విశాలాంధ్ర-కడప : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ ను ఉల్లంఘించే వారిపై కేసులు నమోదు చేసి, దర్యాప్తు వేగవంతం చేయాలని జిల్లా ఎస్.పి శ్రీ సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయం మినీ కాన్ఫరెన్స్ హాలులో పోలీస్, ఎలక్షన్ సెల్ అధికారులకు వర్క్ షాప్ (శిక్షణా కార్యక్రమం) కు జిల్లా ఎస్.పి శ్రీ సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి గారు మాట్లాడుతూ లైసెన్సుడ్ తుపాకులను వెంటనే డిపాజిట్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 2014, 2019 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా, 2024 ఎన్నికల నేపథ్యంలో నమోదైన నేరాల దర్యాప్తు వేగవంతంగా జరిగేలా చర్యలు చేపట్టాలని, నేరస్థులకు సాక్ష్యాధారాలతో శిక్ష పడేలా చూడాలని ఆదేశించారు. ఎన్నికల సంబంధిత కేసుల్లో దర్యాప్తు నైపుణ్యత పెంపొందించుకుని వేగవంతంగా

-2లో

మదనపల్లె అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం

ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్‌ను గెలిపించే బాధ్యత మీదే: రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్: మదనపల్లె నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ ను గెలిపించే భాధ్యత మీరు తీసుకొండి... మదనపల్లె అభివృద్ధి కోసం మరింత బాధ్యతాయుతంగా పని చేస్తాం.. రాజంపేట పార్లమెంటు సభ్యులు పి.వి.మిథున్ రెడ్డి పేర్కొన్నారు. విద్యావంతుడు,ఇంజనీర్ అయిన నిసార్ అహ్మద్ ను మదనపల్లె ఎమ్మెల్యేగా గెలిపించి శాసనసభ పంపాలని కోరారు.మదనపల్లె అభివృద్ధి సమగ్ర అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని, జిల్లా కేంద్రం కంటే వందల కోట్లతో అభివృద్ధి జరిగిందని రాజంపేట ఎంపీ, లోకసభ ప్యానల్ స్పీకర్, లోకసభ వైసిపి పక్షనేత, ఉభయగోదావరి జిల్లాల వైఎస్ఆర్సిపి రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మదనపల్లె పట్టణంలోని సిఎస్ఐ కమ్యూనిటీ హాల్ నందు లాయర్స్ అసోసియేషన్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, ఇతర ముఖ్య నాయకులతో ఎంపీ మిథున్ రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బి.నరేష్ కుమార్ రెడ్డి, వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్, చిత్తూరు ఎంపి రెడ్డెప్ప, పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడు, మున్సిపల్ చైర్ పర్సన్ వి.మనూజా రెడ్డి, పీకేఎం చైర్మన్ ఎన్.వెంకటరెడ్డి యాదవ్, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఇక్బాల్ అహ్మద్, ఏపీ ఎండీసీ చైర్ పర్సన్ షమీం అస్లాం, మున్సిపల్ వైస్ చైర్మన్లు జింక వెంకటా చలపతి, నూర్ అజాం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా కేంద్రంగా అన్ని నియోజకవర్గాలకు సెంటరులో ఉన్నందున రాయచోటి పట్టణాన్ని చేయాల్సి వచ్చిందన్నారు. జిల్లా కేంద్రానికి ధీటుగా మదనపల్లెలో వేలాదికోట్లతో అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు. మదనపల్లె నియోజకవర్గం ప్రశాంతతకు పేరు అని కొనియాడారు.ప్రతి ఒక్కరూ ఇక్కడ ఇళ్లు కట్టుకొని ఇస్థిరపడాలని అనుకుంటారని చెప్పారు. ఇంతటి ప్రశాంతమైన మదనపల్లెను అభివృద్ధి చేయలే కానీ అడ్డుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. ఒకప్పుడు మదనపల్లెలో నెలకొన్న తాగునీటి సమస్య కోసం ట్రాక్టర్ల ట్యాంకులతో నీళ్ల తరలించి కోట్ల రూపాయలు ఖర్చు చేశారని చెప్పారు. అలా కాకుండా శాశ్వత మంచినీటి సమస్య పరిష్కారమయ్యేలా స్వర్గీయ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి కర్నూలు నుండి హంద్రీ-నీవా కాలువ ద్వారా కృష్ణాజిల్లాలో తీసుకొచ్చే కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారని చెప్పారు. ఇందుకు ప్రత్యామ్నాయంగా గాలేరు-నగరి నుండి గండికోట జలాశయం నుండి

-7లో

నారా భువనేశ్వరికి ఘనస్వాగతం

విశాలాంధ్ర-అట్లూరు : ఆంధ్ర రాష్ట్ర, తెలుగు రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా రోడ్డు మార్గాన తిరుమల నుంచి బద్వేల్ నియోజకవర్గంలోని అట్లూరు క్రాస్ రోడ్ వద్దకు చేరుకోగానే బద్వేల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, తనయుడు యువ నాయకుడు రితీష్ రెడ్డి, బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ జనసేన, బిజెపి, అసెంబ్లీ అభ్యర్థి బొజ్జ రోశన్న, లీల కైవల్య రెడ్డి, అట్లూరు మండల ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి, రెడ్డయ్య పుష్ప గుచ్చం ఇచ్చిఘన స్వాగతం పలికారు. ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య, యువ నాయకుడు రితీష్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రేణులు కార్యకర్తలు పాల్గొని బద్వేల్ కడప ప్రధాన రహదారిఅట్లూరు క్రాస్ రోడ్ శ్రీ అవధూత అబ్బిరెడ్డి స్వామి ఆలయం వద్ద తేనేటి విందు ఏర్పాటు చేశారు. అనంతరం క్రాస్ రోడ్డుచేరుకోగానేనారా భువనేశ్వర్‌కి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి అందరికీ అభిమానం చేస్తూ నిజం గెలవాలి రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ని అధికారంలోకి తెచ్చేందుకు జనసేన బిజెపి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఉమ్మడిగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అదేవిధంగా అక్కడికి చేరుకున్న తెలుగుదేశం పార్టీ శ్రేణులు నాయకులు యువ నాయకుడి అభిమానులు పెద్ద ఎత్తున సీఎం చంద్రబాబు నాయుడు, సీఎం చంద్రబాబు నాయుడు అంటూ నినాదాలు

-2లో

రాష్ట్ర అభివృద్ధి బాబుతోనే సాధ్యం

నారా భువనేశ్వరి

విశాలాంధ్ర- ఓబులవారిపల్లి : రాష్ట్ర అభివృద్ధి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంతోనే సాధ్యమవుతుందని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి అభిప్రాయపడ్డారు. మండల పరిధిలోని ముక్కావారి పల్లి సమీపంలో జాతీయ రహదారిపై వెలసి ఉన్న అభయాంజనేయ స్వామి విగ్రహం వద్ద టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో నారా భువనేశ్వరికి ఘన స్వాగతం కార్యక్రమాన్ని గురువారం ఏర్పాటు చేశారు. జిల్లా పర్యటనలో భాగంగా మండల కేంద్రానికి విచ్చేసిన నారా భువనేశ్వరికి ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా గజమాలతో స్వాగతం పలికారు. అదేవిధంగా బాణాసంచా పేలుస్తూ చంద్రబాబు జిందాబాద్ అంటూ నినదించారు.. రాష్ట్రంలో బాబు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ స్లోగన్లు చేశారు. ముక్కారూపానంద రెడ్డి జిందాబాద్.. నియోజకవర్గంలో ముక్కా నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు నినదించారు. మండల కేంద్రానికి విచ్చేసిన నారా భువనేశ్వరి కార్యకర్తలకు అభివాదం చేస్తూ వారిని ఆప్యాయంగా పలకరించారు. అనంతరం నారా భువనేశ్వరి మాట్లాడుతూ విజన్ ఉన్న ఏకైక నాయకుడు నారా చంద్రబాబునాయుడు అని కొనియాడారు. రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని తెలియజేశారు. రాష్ట్ర ప్రజలకు ఎన్నో విధాలుగా లబ్ధి చేకూర్చిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని కొనియాడారు. తిరిగి చంద్రబాబును ఎన్నికల్లో గెలిపించి రాష్ట్ర అభివృద్ధికి దోహదం చేయాలని కోరారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా సంక్షేమ పాలన అందించిన నారా చంద్రబాబు నాయుడుకి ప్రజలందరూ మద్దతు పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరవ శ్రీధర్ టిడిపి సీనియర్ నాయకులు అజయ్ బాబు వాసుదేవ రెడ్డి మరియు వెంకటేశ్వరరాజు చలపతి నరసింహ ప్రసాద్ మరియు అక్బర్ పాల్గొన్నారు.

అక్షరాభ్యాసం కార్యక్రమంలో ట్రిపుల్ఐటీ విద్యార్థులు

విశాలాంధ్ర- వేంపల్లె: వేంపల్లె మండలం కుమ్మ రాంపల్లె గ్రామం లో గురువారం నిర్వహించిన అక్షరాభ్యాసం కార్యక్రమంలో ఒంగోలు ట్రిపుల్ ఐటీ విద్యార్థులు పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ వారం రోజుల కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ ఈ కార్యక్రమం చేపట్టారు. ప్రోగ్రామ్ అధికారి తిరుపతిరెడ్డి, బృందం, విద్యార్థులు కలిసి అక్షరా భ్యాసం కార్యక్రమం ఏర్పాటు చేసి పిల్లలతో పాటు తల్లిదండ్రులను కూడా సమావేశ పరచారు. విద్యార్థులు క్రమశిక్షణ, శుభ్రత తదితర అంశాలను వాలంటీర్లు వివరించారు. విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలని వారు తల్లిదండ్రులకు విశదీకరించారు. విద్యార్థులు మంచి ప్రయోజకులైతే అటు పాఠశాలకు ఇటు తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తెచ్చినవారవుతారని తెలియజేశారు. చదువు ఆవశ్యకతను వివరిస్తూ విద్యార్థులతో ప్రమాణం చేయించారు. పర్యావరణ పరిక్షణ, మొక్కల పెంపకం తదితర అంశాల గురించి వారు క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్12 అధికారి ఇందుమతి, గ్రామస్థులు పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌లను పరిశీలించిన చంద్రమౌళి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలో ఉన్న ఎన్నికల పోలింగ్ కేంద్రాలను గురువారం ఎన్నికల పోలింగ్ కేంద్రాలను అధికారి చంద్రమౌళి పరిశీలన చేపటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎఇన్నికల కమీషనర్ ఆదేశాల మేరకు జిల్లా ఎన్నికల అధికారి ఉత్తర్వుల మేరకు మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలను చేపట్టి జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో ఓటర్లు పోలింగ్ కేంద్రాలలో మౌళిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం ఏర్పాటుచేయడం జరిగిందని అన్నారు. అందులో భాగంగానే అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలన చేయడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద విద్యుత్ దీపాలు, ఎలక్ట్రికల్ పనులను పరిశీలన చేపట్టారు. అనంతరం పరిశీలన నివేదికను జిల్లా ఎన్నికల అధికారికి అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, బిఎల్ఓలు, వీఆర్వోలు కాశి విశ్వనాథరెడ్డి, మహేశ్వర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్ రావు, లక్ష్మి ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

... ఘనస్వాగతం

(మొదటి పేజీ తరువాయి) చేశారు. అనంతరం ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా దేవాన్ష్ ఫోటోతో కూడిన కేక్ ను నారా భువనేశ్వరి చేత కేక్ కట్ చేపించారు. పోరుమామిళ్ల మండలంలోని బాధిత కుటుంబాలను పరామర్శించి రాత్రికి బద్వేల్ పట్టణం ఆర్ఆర్ కన్వెన్షన్ హాల్ చెన్నంపల్లికి చేరుకోనున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పంచ పంచమర్తి అనురాధ, కంచర్ల శ్రీకాంత్, జమ్ములమడుగు ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పుత్త చైతన్య రెడ్డి, బద్వేల్ ఎస్సీ సెల్అధ్యక్షులు కాకి రిషికేశవ, అట్లూరు మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బోవిల్ల. అమర్నాథ్ రెడ్డి, అబ్బిరెడ్డి గారి బోవిల్ల. నరసింహారెడ్డి, కొల్లు. వెంకటసుబ్బారెడ్డి, బోవిల్ల. జై కృష్ణారెడ్డి, కళాశాల ఏవో సుధాకర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, యూత్ లీడర్ బాలకృష్ణ, సంజీవ్, మస్తాన్ యాదవ్, మిత్తి కాయల సునీత యాదవ్, మిత్తికాయల రమణ, శివయ్య స్వామి, సర్పంచ్ సుధా, ఎంపీటీసీ లక్ష్మీదేవి, గంగిరెడ్డి, నర్సారెడ్డి పాటూరు చిలిపి కృష్ణారెడ్డి,కార్యకర్తలు పాల్గొన్నారు.

... ఉల్లంఘిస్తే కేసులు నమోదు

(మొదటి పేజీ తరువాయి) విచారణ జరిగేలా చూడాలన్నారు. జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, ప్రశాంతంగా జరిగేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించాలని, ఎక్కడా చిన్న ఘటనకు తావుండకూడదని ఎస్.పి గారు పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్.పి (అడ్మిన్) లోసారి సుధాకర్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్.పి వెంకట రాముడు, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్.సుధాకర్, ప్రొద్దుటూరు డి.ఎస్.పి మురళీధర్, జమ్మలమడుగు డి.ఎస్.పి డా.టి.డి యశ్వంత్, పులివెందుల డి.ఎస్.పి వినోద్ కుమార్, మైదుకూరు డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, డి.టి.సి డి.ఎస్.పి రవి కుమార్, ఎలక్షన్ సెల్ ఇన్స్పెక్టర్లు 'దిశ' ఇన్స్పెక్టర్ వెంకట కుమార్, డి.టి.సి ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్ రెడ్డి, డి.టి.ఆర్.బి ఇన్స్పెక్టర్ రాజా ప్రభాకర్, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ సయ్యద్ హాషం, కడప టూ టౌన్ సి.ఐ ఇబ్రహీం, రూరల్ సి.ఐ రమణారెడ్డి,సి.కె దిన్నె సి.ఐ శంకర్ నాయక్, ఇన్స్పెక్టర్ రాంభూపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీల ద్రోహి చంద్రబాబు

విశాలాంధ్ర-పులివెందుల: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ముస్లిం మైనార్టీల ద్రోహి అని ఆ వర్గ అధ్యక్షులు నూరుల్లా ధ్వజమెత్తారు. పులివెందుల పట్టణ పరిధిలోని జయమ్మ కాలనీ ముద్దనూరు రోడ్డులో నివాలసముంటున్న పది కుటుంబాలు టిడిపి నుంచి వైసీపీలోకి చేయి. కార్యక్రమంలో భాగంగా వైసీపీ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు నూరుల్లాహ్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్నటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ముస్లింలకు చేస్తున్నటువంటి అభివృద్ధి గురించి పది కుటుంబాలకు తెలియజేశారు. అనంతరం గురువారం మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, సివిల్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీలో చేరిన 10 కుటుంబాలకు వైసీపీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నూరుల్లా మాట్లాడుతూ జగన్ పాలనలోనే ముస్లిం మైనార్టీలు ఎంతో అభివృద్ధి చెందారన్నారు. బీజేపీ ఎన్ ఆర్ సి కార్యక్రమం చేపట్టింది దానికి చంద్రబాబు సపోర్ట్ చేస్తున్నారని, దీని వలన ముస్లిం సమాజానికి చెప్పలేని నష్టం జరుగుతుం దన్నారు... మన జగనన్న ఆంధ్రప్రదేశ్ లో ఎన్ఆర్సి జరగనివ్వనని ముస్లిం సమాజానికి నష్టం వాటిల్లె ఏ పనీ చేయమని మాట ఇచ్చారని తెలిపారు.. అలాగే ముస్లిం సమాజానికి ఏడు ఎమ్మెల్యే సీట్లు కేటాయించి ముస్లింలపై ప్రేమ అభిమానం చాటుకున్నారని తెలిపారు. ఎన్నో సంక్షేమ పథకాలు రాష్ట్ర వ్యాప్తం గా.ఎస్ సి ,ఎస్ టి,బి సి, వర్గాలకు సామాజిక న్యాయం జరిగేలా చూస్తున్న మన జగనన్న ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. దానికి ప్రతికూలంగా పలు ముస్లిం సోదరులు స్పందిస్తూ వైసీపీ గూటికి చేరారని వివరించారు..ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జ్ పురుషోత్తం రెడ్డి కౌన్సిలర్ రమణ కౌన్సిలర్ కిషోర్, పద్మనామంరెడ్డి. చంద్రమౌళి, చంద్రా సంపత్ నాగరాజు ఖాదురు పలు వైసిపి కార్యకర్తలు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

రఫీక్ ఆధ్వర్యంలో 200మంది టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మున్సిపల్ పరిధిలోని 9వ వార్డులో మైనార్టీ నాయకుడు గఫార్ ఆధ్వర్యంలో రాజుపాళెం మండలం తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు ధనిరెడ్డి రామచంద్రారెడ్డి సహకారంతో వైకాపాలో వార్డు ఇంచార్జ్గా పనిచేసిన రఫీక్ కుటుంబసభ్యులతో పాటు 200మంది కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజుల రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి వరదరాజుల రెడ్డి పార్టీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సంధర్భంగా వరద రాజుల రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి తాను ఎల్లప్పుడు అండగా ఉంటానని, అందరు కలిసి ప్రొద్దుటూరులో తెలుగుదేశం జెండా ఎగుర వేద్దామని అన్నారు. తనకు ఐవీఆర్ఎస్ సర్వే ద్వారా టికెట్ రావడానికి ప్రొద్దుటూరు ప్రజలే అని, అన్ని సర్వేలలో తనకు 74శాతం వచ్చిందని, రాచమల్లు ప్రసాద్ రెడ్డి దోపిడిని అరికట్టేందుకు అందరూ కలిసి కృషి చేయాలన్నారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా తాను తన కార్యాలయంలో అందు బాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రిగా గెలిచిన జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో లేరని, తల్లికి, చెల్లికి న్యాయం చేయలేని ముఖ్యమంత్రి ప్రజలకు ఏం న్యాయం చేస్తారని ప్రశ్నించారు. పార్టీలో చేరిన రఫీక్ మాట్లాడుతూ వైకాపా కోసం ఎంతో కష్టపడ్డానని అయితా తగిన గౌరవం, గుర్తింపు లేదని, స్థానిక నాయకత్వం బాగాలేకే తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందన్నారు. వార్డులో కష్టపడి పనిచేసి ఎమ్మెల్యేగా పెద్దాయనను గెలిపించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజుపాళెం మాజీ జడ్పీటీసీ తోట మహేశ్వర్ రెడ్డి, స్థానిక మాజీ కౌన్సిలర్ టప్పా మహబూబ్ బాష, జనసేన నాయకులు సుంకర మురళీ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లలో అవగాహనపై ర్యాలీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓటర్లలో అవగాహన కల్పించే నిమిత్తం గురువారం అధికారులు ర్యాలీ నిర్వహించారు. స్థానిక ముద్దనూరు రోడ్డులోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వద్ద నుండి నాలుగురోడ్ల కూడలి వరకు ర్యాలీ కొనసాగింది. ఇక్కడ మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఓటర్లు ఓటు విలువను తెలుసుకోవడం ద్వారా ప్రజా స్వామ్యానికి ఊతం ఇవ్వాలని మండల తాహసీల్దార్ సౌజన్యలక్ష్మీ కోరారు. ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రామకృష్ణ, ఎంపీడీవో జాషువ, ఎంఈవో శివప్రసాద్, ఎస్ఐ చిరంజీవితో పాటు రెవెన్యూ, మండల పరిషత్, మున్సిపల్, పోలీసుశాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గొడవలకు పాల్పడితే చర్యలు తప్పవు: సీఐ

విశాలాంధ్ర - చెన్నూరు : రాబోయే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి గ్రామాలలో గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సీఐ పార్థసారధి పేర్కొన్నారు. గురువారం రాచిన్నాయపలి, రామనపల్లి, చెన్నూరులోని తూర్పు హరిజనవాడలో కేంద్ర బలగాలతో పోలీసు కవాతు నిర్వహించారు. సిఐ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏవైనా గొడవలకు పాల్పడితే వారికి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని, ఆ కేసు వారిపై అలానే జీవితాంతం ఉంటుందని పేర్కొన్నారు.

తాహసీల్దార్ దృష్టికి ఇసుక అక్రమ రవాణా



విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని హనుమనగుత్తి గ్రామ సమీపంలో గల పెన్నానది నుండి ఇసుక అక్రమంగా తరలిస్తున్న వ్యవహారంపై గురువారం టీడీపీ మండల బాధ్యులు మాలేపాడు మోహన్‌రెడ్డి, హనుమనగుత్తి గ్రామానికి చెందిన చెమికల రామమోహన్ రెడ్డితో పాటు పలువురు మండల తాహసీల్దార్ సౌజన్యలక్ష్మీ దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశానుసారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తాను కూడా క్షేత్రస్థాయిలో పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో చాంద్‌బాష (పెద్దసేన్)తో పాటు మాలేపాడు గ్రామానికి చెందిన వెంకటేశ్వర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటింగ్ పై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర- రామపురం : రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్స్ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సరస్వతి పల్లి పంచాయతీ సెక్రెటరీ సంజీవరెడ్డి గురువారం గ్రామపంచాయతీలో ఓటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ 18 సంవత్సరాల నిండిన ప్రతి పౌరునికి భారత రాజ్యాంగం కల్పించిన హక్కు ఓటు హక్కు అని ప్రతి పౌరుడు తన హక్కును విధిగా వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో వీఆర్వో హేమలత మహిళా కానిస్టేబుల్ మౌనిక గ్రామస్తులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం

విశాలాంధ్ర-గాలివీడు: పోరాటం ఫలితంగా కడపవాండ్లపల్లె దళితవాడకు త్రాగునీటి నీటి సమస్య పరిష్కారం అయిందని సిపిఐఎంఎల్ లిబరేషన్ అన్నమయ్య జిల్లా నాయకులు. మావులూరి విశ్వనాథ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా గ్రామంలో త్రాగునీటి నీటి సమస్య తీవ్రంగా ఉండేదన్నారు.సమస్య తెలుసుకొని సిపిఐఎంఎల్ లిబరేషన్ పార్టీ జోక్యంతో మంచి నీటి సమస్య పరిష్కారం దిశగా వెంటనే బోరు వేయించడం జరిగిందన్నారు.అనంతరం స్థానికులు సీపీఐఎంఎల్ పార్టీకి అభినందనలు తెలిపారన్నారు.

సీఎంను కలిసిన రామగోవిందారెడ్డి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని తాడేపల్లి తన నివాసంలో కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, జడ్పీటీసీ సభ్యులు రామగోవిందారెడ్డిలు ముఖ్యమంత్రిని కలిసి శాలువాతో సన్మానించి పుష్ప గుచ్ఛం అందించారు. ఈ సంధర్భంగా మైదుకూరు సమస్యలు, బ్రహ్మంగారి మఠం సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. మండలాల అభివృద్ధి, పలు సమస్యలపై చర్చించారు. జిల్లాలో జిల్లా పరిషత్ చైర్మన్ సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్యాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుడి అరెస్ట్: సీఐ

విశాలాంధ్ర- పులివెందుల: పులి వెందుల పట్టణం నగరిగుట్టలో ఈనెల 18వ తేదీ సోమవారం జరిగిన హత్య సంఘటనకు సంబంధించిన కేసులో నిందితుడు రెంటాల సురేష్ బాబును అరెస్టు చేసినట్లు సీఐ శంకర్ రెడ్డి తెలిపారు. ఈ హత్య సంఘటనకు సంబంధించి స్థానిక పోలీస్ స్టేషన్ లో గురువారం ఆయన మీడియాకు వివరించారు. ఆ వివరా లు ఇలా ఉన్నాయి. పులివెందుల పట్టణం నగరిగుట్టలో రెంటాల సురేష్ బాబు, రెంటాల బాబు రెండు కుటుంబాలు నివసిస్తున్నాయి. వీరు వరుసకు దాయాదులవుతారు. రెంటాల బాబు పట్టణ పరిధిలోని నక్రం బడిలో 9వ తరగతి చదువుతున్నాడు. ఇది ఇలా ఉండగా సురేష్ బాబుకు వివాహం కాకపోవడంతో అప్పుడప్పుడు బాబు తల్లి భోజనంలోకి కూరలు పంపించేది. సురేష్ బాబు మెంటల్‌గా ఉన్నట్లు నటిస్తూ గట్టిగా అరుస్తుండేవాడు. అప్పుడప్పుడు రెండు కుటుంబాల మధ్య చిన్నచిన్న గొడవలు జరుగుతుండేవి. ఈ క్రమంలో సోమవారం రెంటాల సురేష్ బాబు ఇంటిలోకి వెళ్లి బ్యాటుతో బాబును తీవ్రంగా గాయపరిచి చేతులతో కొట్టి హతమార్చాడు. ఈ హత్య సంఘటనకు సంబంధించి తల్లి అనురాధ దేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసినట్లు ఆయన వెల్లడించారు. రాబడిన సమాచారం మేరకు హంతకుడు సురేష్ బాబు పట్టణ పరిధిలోని పార్నపల్లి రోడ్డులో సంచరిస్తున్నట్లు తెలుసుకున్నామన్నారు. ఈ క్రమంలో తాము అక్కడికి వెళ్లిన తరువాత తమను చూసి తచ్చాడుతున్న సురేష్ బాబును అదుపులోకి తీసుకొని విచారించగా బాబును చంపినట్లు అంగీకరించాడన్నారు. దీంతో సురేష్ బాబును గురువారం అరెస్ట్ చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు శంకర్ రెడ్డి వెల్లడించారు.

ఉర్దూ పాఠశాలలను బలోపేతం చేయండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఉర్దూ పాఠశాలల బలోపే తానికి సహకరిం చాలని గురువారం ఆర్‌జేడీ వై. రాఘవ రెడ్డి ని , రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ (రూట) రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ముహమ్మద్ అయ్యూబ్ , రాష్ట్ర కన్వీనర్ షహబుద్దీన్ లు వినతిపత్రం అందజేసారు.ఈ సందర్భంగా ముహమ్మద్ అయ్యూబ్ మాట్లాడుతూ ఇంగ్లిష్ మీడియం తో పాటు రాష్ట్ర రెండో అధికార భాష ఉర్దూ మీడియం ను సమాంతరంగా నిర్వహించాలని కోరారు. ఉర్దూ మీడియం పాఠశాలల ఉనికిని తప్పక కాపాడుతామని ఆర్‌జేడీ వై.రాఘవ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో సమగ్ర శిక్ష ఏపిసి ప్రభాకర్ రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ అరుణ్ , జిల్లా హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు విశ్వనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నగర పంచాయతీ కమీషనర్‌పై విచారణ చేయాలి

విశాలాంధ్ర -కమలాపురం : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉందన్న విషయం అందరికీ తెలిసిందే. అయితే ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తున్నారని ప్రస్తుత కమలాపురం నగర పంచాయితీ కమీషనర్ ఎన్నికల కోడ్ నియమావళి ప్రకారం సొంత జిల్లాలో పని చేయవచ్చా లేదా అని ఎందుకు బదిలీ చేయలేదని తెలుగుదేశం వార్డ్ కౌన్సిలర్. బాబుల్ అహ్మద్ రఫీ. రీహాన్ లు పేర్కొన్నారు. గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఎన్నికల ప్రత్యేక అధికారి సుబ్రహ్మణ్యం తెలుగుదేశం వార్డు కౌన్సిలర్లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమీషనర్ ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ప్రవర్తించడమే కాకుండా అధికార వైసీపీకి భజన చేస్తూ ఆ పార్టీకి తొత్తుగా వ్యవహరిస్తున్నారని వారు తెలిపారు. స్థానిక కమీషనర్ పై న్యాయ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు అందులో పేర్కొన్నారు.

ఆదరణ షెల్టర్‌లో క్షయవ్యాధి నివారణ వారోత్సవాలు

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : కడప నగరంలోని క్షయవ్యాధి నివారణ కేంద్రం ఓల్డ్ రిమ్స్ లోని ఆదరణ షెల్టర్ లో క్షయవ్యాధి నివా రణ వారోత్స వాల సందర్భం గా గురువారం ఆదరణ లోని నిరాశ్ర యులకు క్షయవ్యాధి ఎవరికి వస్తుంది, దాన్ని కనుగొనడం, ఎలా, ప్రభుత్వం క్షయవ్యాధి కి ఏ టెస్ట్ లు చేస్తుంది, క్షయవ్యాధి మందులు ఎలా వాడాలి వంటి విషయాలను స వివరం గా క్షయవ్యాధి నివారణ కేంద్రం సూపర్ వైసర్ సుబ్బారాయుడు తెలిపారు.కటీన్యూ గా దగ్గు రావటం, రాత్రి పూటజ్వరం రావటం ఉంటే వెంటనే క్షయవ్యాధి నివారణ కేంద్రం లో పరీక్షా చేసుకోవాలని, క్షయవ్యాధి (టిబి) ఉంటే వేల రూపా యల మందు లను ప్రభుత్వం ఉచితం ఇస్తుంది అని, తెలిపారు. ప్రతి నెల రోగి మంచి ఆహారం తినాలని అయిదు వందల రూపాయలను ఇస్తుం దని, ప్రస్తుతం పవర్‌గ్రిడ్ వారు సరుకులు రోగికి ఇస్తున్నారని తెలిపారు. వేసుకోవటం తనకు వ్యాధి పోయిందని తెలిపి రేపు ఉదయం అందరు గళ్ళ పరీక్షా చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో యెన్. ప్రవీణ్ కుమార్, బి. ధనుంజయ, పి. శ్రీధర్ ఆదరణ మేనేజర్ అనూష నిరాశ్రయులు పాల్గొన్నారు.

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర-రామాపురం: మండలంలోని రాచపల్లి. చిట్లూరు. కల్పనాయుని చెరువు గ్రామాల్లో గురువారం రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆయన కుమారుడు నిచ్చల్ నాగిరెడ్డి లు సుడిగాలి పర్యటన నిర్వహిం చారు. ఈ సందర్భంగా రాచపల్లి పంచా యతీలోని నాయునివారిపల్లి . గంగనేరు క్వాటర్స్. వడ్డేపల్లి. బాల్ రెడ్డి గారి పల్లి. చిట్లూరు పంచాయతీలోని చెరువు ముందర పల్లి. కల్పనాల చెరువు పంచాయతీలోని అగ్రహారం హరిజనవాడ. గ్రామాల్లో ఆయన పర్యటించి టిడిపి కార్యకర్తల తో ముఖాముఖ సమావేశం నిర్వహించారు.తాను రాయచోటి నియోజక వర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని తను గెలిపించాలని టిడిపి నాయకులను కార్యకర్తలను ఆయన కోరారు. ప్రతి కార్యకర్త ఇంటికి వెళ్లి కార్యకర్తలను సంప్రదించి మాట్లాడారు. గ్రామాల్లో ఆయనకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణ పై అవగాహన

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణం బోస్‌నగర్ లోని నారాయణ స్కూల్ నందు అగ్ని ప్రమాదాల నివారణ మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఫైర్ ఆఫీసర్ వెంకట్రామిరెడ్డి తన సిబ్బందితో పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు సంభవించి నప్పుడు ఇతరులను ఏ విధంగా కాపాడాలి, తమను తాము ఎలా రక్షించుకోవాలి వంటి వాటిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ఏజీఎం శంకర్ రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో ఆత్మ ధైర్యాన్ని నింపుతామని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ ఖాదర్ వలీ మాట్లాడుతూ నారాయణ విద్యాసంస్థలు విద్యార్థులకు అక్కడ మిక్స్ తో పాటు అనేక విషయాలపై అవగాహన కల్పించడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో నరసింహులు, అక్కడమిక్ డీన్ యువరాజ్, వైస్ ప్రిన్సిపల్ సుగుణవేణి, నందిని, అకాడమిక్ కోఆర్డినేటర్స్ సంపత్, జెరూష, భాను శ్రీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అడవులను రక్షించుకుందాం

విశాలాంధ్ర-రాయచోటి: అడవులే మనమాన వులకు ఎంతో ఉపయోగపడే ఆర్థిక సంపద అని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ప్రధానోపాధ్యాయులు నరసిం హారెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా అడవుల సంరక్షణ పై గురువారం పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవులు పక్షు లు, జంతువులకు నివాసాలు మాత్రమే కాకుండా అవి సమీపంలో నివసించే ప్రజలకు జీవనాధారంగా కూడా ఉపయో గపడుతున్నా యన్నారు. అడవులు ఎక్కువగా ఉంటే వర్షాలు విస్తారంగా కురుస్తాయ న్నారు. మానవులు బతకడానికి అవసరమైన ఆక్సిజన్ అడవుల నుంచి ఉచితంగా లభిస్తుంద న్నారు. అడవులను నరికి వేయడం వలన భూగోళం వేడెక్కుతుందన్నారు. అడవుల వలన కలిగే ప్రయోజనాలపై ప్రజలందరికీ అవగాహన కల్పించాలన్నారు . అడవుల సంరక్షణ పై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమ తులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శంకరయ్య, రవిశంకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

సాయి ఇగ్నైట్ సదస్సుకు అపూర్వ స్పందన

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో మేనేజ్మెంట్ విభాగపు ఆధ్వర్యంలో గురువారం బిజినెస్ క్విజ్ ,ఆడ్ జాబ్, యంగ్ మేనేజర్ మరియు ఇన్నోవేషన్ బిజినెస్ ఐడియాస్ వంటి అంశాలపై నిర్వహించిన సాయి ఇగ్నైట్-2కె24 కార్యక్రమానికి అపూర్వ స్పందన లభించింది. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా హాజరైన పట్టణ వై.వి.ఎన్.ఆర్ డిగ్రీ కాలేజ్ కరస్పాండెంట్ శ్రీ వై.వి జయప్రకాశ్ రెడ్డి మరియు విశిష్ట అతిథిగా ఎం.ఎన్.ఆర్ జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ ఎం.అశోక్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ వ్యవస్థను పటిష్టపరిచి ఉత్పాదన పెంచడంలో మేనేజ్మెంట్ విభాగం కీలకమైనదని కాలేజీ స్థాయిలోనే ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా వైవిధ్యమైన ఆలోచనలతో కొత్త ఆవిష్కరణలకు అవకాశం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఉత్పాదక రంగంలో భారతదేశం ప్రపంచ దేశాల పెట్టుబ డుల స్వర్గధామంగా ఉంద ని, కావున ఈ రంగంలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఎక్కువ అని తెలియజేశారు. శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ కామర్స్, అకౌంటెన్సీ, బిజినెస్, బ్యాంకింగ్ మరియు మార్కెటింగ్ వంటి పలు విభాగాలలో మేనేజ్మెంట్ విద్యార్థుల పాత్ర కీలకమని వివరించారు. పట్టుదల తో అనుకున్న లక్ష్యాన్ని సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు అర్థమెటిక్, కమ్యూనికేషన్ స్కిల్స్, రీజ నింగ్ వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ కల్పిస్తు న్నామని అర్హులైన విద్యార్థిని విద్యార్థులకు ఉద్యోగ భరోసా కల్పిస్తున్నామని వివరించారు. మేనేజ్మెంట్ విభాగాధిపతి ఇంతియాజ్ మాట్లాడుతూ కళాశాల లో డిజిటల్ లైబ్రరీ బోధన మరియు పరిశోధనలు అనుభవజ్ఞులైన అధ్యాపకులు అందుబాటులో ఉన్నారని కావున విద్యార్థినీ విద్యార్థులు అవకాశా లను సద్వినియోగం చేసుకొని ఉద్యోగ ఉపాధి రంగపు అవకాశాలను అందిపుచ్చుకోవాలని తెలి యజేశారు . ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ కళాశాలల నుండి సుమారు 42 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసా పత్రం మరియు జ్ఞాపికలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, వివిధ విభా గాధిపతులు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

నారా భువనేశ్వరికి ఘన స్వాగతం

విశాలాంధ్ర- రాజంపేట: నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా తిరు మల నుండి రాజంపేట మీదుగా బద్వేల్ వెళుతున్న టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరికి టీడీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. గురువారం వెంకటరాజంపేట వద్ద భువనేశ్వరి కోసం టీడీపీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షు లు చమర్తి జగన్ మోహన్ రాజు, రాజంపేట ఇంచార్జి బత్యాల చెంగల రాయుడు వర్గీయులు పెద్ద ఎత్తున వెంకట రాజంపేట కనక రుద్రమ్మ ఆలయం వద్దకు చేరుకొని ఘన స్వాగతం పలికేందుకు సిద్ధమయ్యారు. ఐతే, భువనేశ్వరి రాగానే బానాసంచా పేల్చుతూ గజమాల తో స్వాగతం పలికారు. గతంలో నీటి ప్రాజెక్టుల సందర్శ నార్థం చంద్రబాబు నాయుడు పర్యటిం చినప్పుడు కూడా సిద్దవటం వరకు వచ్చిన బాబు రాజంపేటలో అన్నమయ్య వరద ప్రాజెక్ట్ ను సందర్శించ కుండా వెళ్లారు. లోకేష్ బాబు సైతం యువగళం పాదయాత్రలో సిద్దవటం నుంచి అటే వెనుతిరిగారు. టీడీపీ అధిష్టానం వైఖరి టీడీపీ శ్రేణులలో పలు అనుమా నాలకు తావిస్తోంది. పొత్తులో భాగంగా రాజంపేట నియోజక వర్గం జనసేనకు కేటా యించే ఉద్దేశ్యం ఉండ టం వలనే రాజంపేట నియోజక వర్గం పట్ల టీడీపీ అధిష్టానం ప్రత్యేకంగా చూడటం లేదనే వాదన కూడా వినిపిస్తోంది. ఈ కార్యక్రమంలో టీడీపీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, పాల్గొన్నారు.

ఆరు కిలోల కణితి తొలగింపు

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట మండలానికి చెందిన మల్లేశ్వరి అనే మహిళ గర్భసం చి నుంచి ఆరు కిలోల కణితి ని తొలగించామని డాక్టరు శ్రీ కృష్ణ మాలేపాటి తెలిపారు. పట్టణం లోని డాక్టర్ కృష్ణాస్ లైఫ్ ఆసుపత్రి నందు డాక్టరు శ్రీ కృష్ణ మాలేపాటి ఈ శస్త్రచికిత్సను విజయవంతంగా చేశారు. ఆయన మాట్లాడుతూ రాజంపేట లో ఇలాంటి శస్త్రచికిత్స జరగడం ఇదే మొదటిసారి అన్నారు. పది సంవత్సరాల నుండి ఆ మహిళ కడుపు నొప్పితో బాధపడుతూ పలు ఆసుపత్రులు తిరిగిందని, ఎక్కడా నయం కాకపోవటంతో తమ ఆసుపత్రికి వచ్చిందని తెలిపారు. ఎంఆర్ఐ స్కానింగ్ ద్వారా గర్భ సంచిలో గడ్డ ఉందని గుర్తించి, రెండు గంటల పాటు శ్రమించి విజయవంతంగా కణితి ని తొలగించామని తెలిపారు.

జువారీ కాలనీలో వైసీపీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని జువారీ సిమెంట్ పరిశ్రమ కాలనీలో ఎర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య గురువారం గడపగడపకు మన ప్రభుత్వం పేరిట ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు నాయకులు, కార్యకర్తలతో కలిసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రతి ఒక్కరినీ అభ్యర్థించారు. కాలనీలోని ప్రతి గడప గడపకు వెళ్లి ఎంపీగా అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా సుధీర్‌రెడ్డిని గెలిపించడం ద్వారా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాష్ట్రానికి మరోమారు ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. వీరికి కాలనీలో సాదరస్వాగతం లభించింది. కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఎం.మోహన్‌రెడ్డితో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, పరిశ్రమలోని పలు కార్మిక సంఘాలకు చెందిన కార్మికులు, నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి కావాలంటే ..

జగనన్నను మరోసారి ఆశీర్వదించాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సంక్షేమం అభివృద్ధి కావాలంటే మరోసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్య మంత్రిగా చేయాలని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం సంబేపల్లె మండలం గుట్టపల్లె వీరాంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి గుట్టపల్లి గురిగింజకుంట గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఇంటింటి ప్రచారంలో జగన్ ప్రభుత్వంలో గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను తెలియపరుస్తూ , మరోమారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఆదరించి,ఆశీర్వదిస్తే ప్రజలకు మరింత మెరుగైన పాలన,సంక్షేమం, అభివృద్ధి జరుగుతుందన్నారు. ,ఎంఎల్ఏ అభ్యర్థిగా తనకు, ఎంపి అభ్యర్థిగా మిథున్ రెడ్డి కి మరోమారు అవకాశం కల్పించాలని శ్రీకాంత్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు .బిసి లంటే బ్యాక్ వర్డ్ క్యాస్ట్ కాదు బ్యాక్ బోన్ అని ప్రభుత్వం నిరూ పించిందన్నారు. వై ఎస్ ఆర్ చేయూత, నేతన్న హస్తం, రజకులు, టైలర్లు, నాయీ బ్రాహ్మణులు , ఆటో వాలా లకు ఆర్థి సహాయం, బీసీ లకు చెందిన విద్యార్థుల తల్లులకు అమ్మఒడి తదితర పథకాల ద్వారా సింహ భాగం బీసీ లు లబ్ది పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందేలా సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. జగన్ పాలనలోనే సామాజిక న్యాయం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి సర్పంచులు చిదంబర రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డి, వెంకటరమణ నాయక్ , వైస్ ఎంపీపీ పొత్తూరు రవీంద్రనాయుడు, వైసిపి నాయకులు గొర్ల రమేష్ రెడ్డి,మాజీ ఎంపిపి నాగిరెడ్డి, మండల వ్యవసాయ సలహా సంఘ అధ్యక్షుడు వాసుదేవ రెడ్డి, రాళ్లపల్లె రవీంద్ర నాయుడు, నూర్ అహమ్మద్, బిసి సెల్ నియోజకవర్గ కన్వీనర్ నాగరాజు యాదవ్, వసంతు శ్రీనివాసులురెడ్డి, ఎంపిటిసి శ్రీధర్ రెడ్డి,నాయకులు యర్రపురెడ్డి బ్రహ్మానంద రెడ్డి,లక్ష్మీకర్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, శివారెడ్డి,మాజీ ఎంపిటిసి శివయ్య,వాయల్పాటి ఆనంద్ కుమార్ రెడ్డి,లాయర్ శ్రీనివాసులు రెడ్డి,మాజీ డీసీఎంఎస్ డైరెక్టర్ బుల్లి వెంకట రమణ,తిరుపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

1306 సర్వేనెంబర్ నిజ నిజాలు తేల్చండి: సీపీఐ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : రంగసముద్రం పంచాయతీలోని సర్వే నెంబర్ 1306 లో 1,2, లేటర్లుకు సంబంధించి రెవెన్యూ అధికారులు నిగ్గు తేల్చాలని, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వీరశేఖర్, ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్‌లు రెవిన్యూ అధికారులపై మండిపడ్డారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు వీరశేఖ ర్, మస్తాన్‌లు మాట్లాడుతూ 1306 సర్వేనెంబర్‌లో కొంతమంది వ్యక్తులు మాకు రిజిస్టర్ అయినదని, కొంతమంది మా భూమి అని, సిమెంట్ పోల్లు పగలగొట్ట డం, మరికొందరు రాళ్లతోలి బేస్ మట్టాలు వేయడం, మరికొందరు దిమ్మెలతో హద్దులు ఏర్పరుచుకోవడం జరుగుతున్నది. నిజానికి 1306 సర్వేనెంబర్ భూమి ప్రభుత్వ భూమి, రిజిస్ట్రేషన్ భూమి, తెలియని పరిస్థితి ఏర్పడుతుంది. ఆన్లైన్లో సర్వేనెంబర్ పెండింగ్ చూపించడం, దీని వెనకాల పోరుమామిళ్ల తాసిల్దార్ కార్యాలయంలో కొంతమంది రెవెన్యూ అధికారులు, వీఆర్ఏ, వినకుండే వ్యక్తుల వద్ద నుండి లక్షల రూపాయలు వసూలు చేసుకుని సొమ్ము చేసుకుంటున్నారు. కానీ సాగుకు మాత్రమే అనుమతులు పొందిన డీకేటి భూముల్లో వెంచర్లు ఎలా వేస్తున్నారో, ఎలా అమ్మకాలు జరుగుతున్నాయో, రెవెన్యూ అధికారులు, పంచాయతీ అధికారులు ఎలా అనుమతులు ఇస్తున్నారు తెలియని పరిస్థితి నెలకొన్నది కళు ్ళండి చూడలేని కబోతుల్లా అధికారులు వ్యవహరించడం చాలా బాధాకరం అన్నారు. కనుక వెంటనే బద్వేల్ ఆర్డీవో ఆకుల వెంకటరమణ చొరవ తీసుకొని కోట్ల రూపాయలు విలువ చేసే ఈ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని, సిపిఐగా డిమాండ్ చేస్తున్నాం. ఈ సర్వే నంబర్ వెనకాల ఉన్న రెవెన్యూ అధికారుల అవినీతి, ముసుగులు తొలగించి, వాస్తవాలను నిగ్గు తేల్చాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ ఏరియా కార్యవర్గ సభ్యులు కేశవ, సుబ్బారెడ్డి, జాకోబ్, ఇమ్మానియేలు, పివి రమణ, గూడూరు పెంచలయ్య, అనిల్, ప్రసాద్, మండల నాయకులు పీరయ్య, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికల నిర్వహణకు సహకరించండి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల ను ప్రశాంత వాతావరణంలో నిర్వహిం చ డానికి అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సహక రించాలని ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారిణి బి. లీలారాణి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం తహశీల్దార్ కార్యాల యంలో జరిగిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల నియమాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాల న్నారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పారదర్శకం గా నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు.ఎన్నికల ప్రక్రియ ముగిసేంతవరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు లో ఉంటుందన్నారు.ఈ సమయంలో రాజకీయ పార్టీలు అభ్యర్థులు ఎన్నికల నియమావళికీ లోబడి నడుచుకోవా లన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు భవనాలు వాణిజ్య స్థలాల్లో రాజకీయ ప్రకటనలు గోడ రాతలు పార్టీల జెండాలు పోస్టర్లు హోర్డింగ్స్ కటౌట్లను పూర్తిగా తొలగించాలని సూచించారు. ఎన్నికల నియమాళిని పటిష్టంగా అమలు చేయాలన్నారు. అనుమతి లేనిదే బహిరంగ ప్రదేశాలలో సమావేశా లు, ర్యాలీలు లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేయరాదన్నారు. ఎన్నికల కోసం అన్ని విధాల సంసిద్ధత ఎంతో కీలకమైం దన్నారు. నియో జక వర్గంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలుపై పటిష్ట చర్యలు చేపట్టాల న్నారు.కుల,మత ప్రాంతీయ పరమైన విద్వే షాలు చేయడం, రెచ్చగొట్టేలా రాజకీయ నేతలు ప్రవర్తించకూడదన్నారు. ప్రతి నియోజక వర్గ కేంద్రం లో ఎన్నికల కంట్రోల్ రూములు ఏర్పాటు చేసి ఫిర్యాదు లు స్వీకరించడం జరుగుతుందన్నారు. మద్యం నగదు నిషేధిత డ్రగ్స్ అక్రమ రవాణాన్ని సమూలం గా నిర్మూలించడానికి పోలీసులు పగడ్బందీగా తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి తహశీల్దార్ ఆర్.శివ రాముడు, డిఎస్పీ బాబ్జి, తహశీల్దార్లు ఇంద్రాణి (పెనగలూ రు), వెంకటనారాయణ (పుల్లంపేట), జ్ఞానేశ్వరి (చిట్వేల్), శేషగిరిరావు (ఓబులవారిపల్లి) సర్కిల్ ఇన్స్పెక్టర్లు టి.బాబు (అర్బన్), సురేంద్రనాద్ రెడ్డి (రూరల్), డిప్యూటీ తహశీల్దార్ డి అమరేశ్వరి, ఆర్ఐ రాజశేఖర్,ఎస్ఐ హసావత్ డాక్టర్ నాయక్,ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ఏ సిద్దేశ్వరరావు, ట్రాన్స్ కో ఎఇ యోగానంద్, అన్ని పార్టీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

సీజీఆర్ టాలెంట్ మీట్-24 పోస్టర్ల ఆవిష్కరణ

విశాలాంధ్ర-రాజంపేట : అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం సీజీఆర్ టాలెంట్ మీట్ -24 పోస్టర్ ను కళాశాల వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజీఆర్ టాలెంట్ మీట్ నందు టెక్నికల్ సింపోజియం, ప్రాజెక్ట్ ఎక్స్ ఫో, పోస్టర్ ప్రజెంటేషన్, కల్చర్ ఈవెంట్స్, స్పాట్ ఈవెంట్స్ అనే అంశాలు కలవని, ఈ కార్యక్రమం ఏప్రిల్ 3, 4 తేదీలలో జరగనుందని, ఈ కార్యక్రమం వల్ల విద్యార్థులలో వ్యక్తిగత నైపుణ్యం పెరుగుతుందని, అన్ని ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఎం.వీ నారాయణ, డీన్ ఆఫ్ స్టూడెంట్స్ డాక్టర్ ఎం.సుబ్బారావు, డాక్టర్ ఓ. హేమకేశవులు, అసోసియేట్ ప్రొఫెసర్, ఈ.ఈ.ఈ విభాగం, అడ్మినిస్ట్రేటీవ్ అధికారి నూకా సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

20 కుటుంబాలు టీడీపీలోకి చేరిక

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మండలం లెక్కలవారిపల్లె పంచాయతీ గంజికుంట కి చెందిన నరసింహులు, మహేష్, నాగేష్, వెంకట రమణ మరియు రాము తదితర 20 కుటుంబాలు మైదుకూరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో టీడీపీ లోకి చేరటం జరిగింది.ఈ కార్యక్రమంలో లెక్కలవారిపల్లె సర్పంచ్ జయ భారత్ రెడ్డి, గంజికుంట స్వామి, మధు పాల్గొన్నారు.

నారా భువనేశ్వరికి ఘనస్వాగతం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : నిజం గెలవాలి అనే కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి గురువారం ఒంటిమిట్టకు చేరుకున్నారు. ఇందులో భాగంగా తెలుగు తమ్ముళ్లు, తెలుగు మహిళలు పెద్ద ఎత్తున ఆమెకు ఘనస్వాగతం పలికి దుశ్శాలువతో ఘనసన్మానం చేశారు. వీరి వెంట రాజంపేట టీడీపీ నాయకులు జగన్ మోహన్‌రాజు ఉన్నారు. నిజం గెలవాలి అనే కార్యక్రమానికి ఎన్‌డీఏ భాగస్వాములైన జనసైనికులు, బీజేపీ కార్యకర్తలు, మహిళా నేతలు,అభిమానులు, టీడీపీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆమెకు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన వారందరు ముక్తకంఠంతో మీ నాన్న గారు స్థాపించిన పార్టీ ఇప్పటి వరకు రాజంపేటలో ఏ పార్టీ గెలుస్తుందో ఆ పార్టీయే రాష్ట్రంలో రాజ్యమేలుతుందని ప్రగాఢ విశ్వాసమని ఎవరైతే పార్టీ కష్టకాలంలో ఆదుకుంటారో అండగా నిలుస్తారో వెన్నుచూపకుండా ముందుకెళతారో వారికే పార్టీలో ప్రథమస్థానం ఉంటుందని ఈ సాంప్రదాయం కొనసాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సుంకేసుల చౌడయ్య, సంగంరాజు ధన, సంగంరాజు హరిరాజు, సుంకేసుల పండు, కొండమాచుపల్లె మాజీ సర్పంచ్ మామిళ్ల శ్రీహరి, టీడీపీ సీనియర్ నాయకులు డా.శివ, టీడీపీ మండల నాయకుడు మోదగల నరసింహులు, శివారెడ్డి, హరినాథరెడ్డి, పెద్ద ఎత్తున టీడీపీ అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు అతి పవిత్రమైనది

విశాలాంధ్ర -మైలవరం : రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు అతి పవిత్రమైనదని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామి రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని దొమ్మర నంద్యాల గ్రామంలో బాషా, హుస్సేన్ పీర్ ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా భూపేష్ మాట్లాడుతూ అన్ని మతాలలో కూడా ఉపవాస దీక్షలు ఉంటాయని కానీ ముస్లింల రంజాన్ మాసంలో జరిగే ఉపవాస దీక్షలు అతి పవిత్రమైనవని దీక్షను విరమించే సమయంలో ఇఫ్తార్ విందు ఇవ్వడం ముస్లిం సోదరుల ఐక్యతకు నిదర్శనమన్నారు. ఈ సామాజిక వర్గంలో పేదలకు మంచి పౌష్టికాహారం అందించడంలో ముందుకు వచ్చిన సోదరులందరికీ అభినందనలు తెలిపారు. మహమ్మద్ ప్రవక్త చెప్పిన నియమాలలో పేదలకు అన్నదానం చేయడం, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం, జీవితకాలంలో మక్కాను సందర్శించడం వంటి గొప్ప నియమాలు అని ముస్లిం సోదరులతో పాటు సమాజంలోని అన్ని వర్గాల వారికి మేలు జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

కోడ్ కూసినా రెపరెపలాడుతున్న టిడిపి జెండా

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినా అధికారులు ఇంకా నియమావళిని అమలు చేసేందుకు వెనుకాడుతున్నారు. నియోజకవర్గ అసెంబ్లీ కేంద్రం కోడూరు టౌన్ లోని బరోడా బ్యాంక్ ఎదురుగా (పాత బజారు) ఉన్న ఎస్ఎల్ సి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలపైన చంద్రబాబు నాయుడు, తనయుడు నారా లోకేష్ బాబు పోటోలు కలిగి ఉన్న పసుపు జెండా రెపరెపలాడుతుంది. ఎన్నికల కమీషన్ ఆదేశాలు రైల్వేకోడూరులో పూర్తి స్థాయిలో అమలు కావడం లేదు.

తప్పుడు ధృవపత్రాలు సృష్టించిన వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్లకు చెందిన కల్లూరు రామకృష్ణారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ వైఎస్ఆర్ జిల్లా పోరుమామిళ్ల మండలం రంగసముద్రం పంచాయతీలో 1306,/1,2 సర్వే నెంబర్ల లోని 9.92 సెంట్లు పొలాన్ని పోరుమామిళ్ల సహకార బ్యాంకు వారు 2006-2007, సంవత్సరంలో వేలం వేయడం జరిగింది. సదరు పొలాన్ని కల్లూరు రామిరెడ్డి వారు వేలంలో కొనడం జరిగింది. అనంతరం సదరు పొలంపై హైకోర్టు ఈపీ నెంబర్ జె. 14018/2010 జడ్జిమెంట్ తీసుకొని బద్వేల్ సబ్ రిజిస్టర్ ఆఫీస్ నందు రామిరెడ్డి రిజిస్టర్ చేయించుకుని, అనంతరం సదరు పొలాన్ని కల్లూరు రామకృష్ణారెడ్డిఅయిన నాకు2011 అమ్మడం వలన బద్వేల్ సబ్ రిజిస్టర్ ఆఫీస్ నందు నేను రిజిస్టర్, 2567/2011. చేయించుకుని పై విధంగా హక్కు పొందిన ఆ పొలాన్ని నేను కొద్దిమందికి అమ్మడం 2011లో రిజిస్టర్ చేయడం జరిగింది. ఇటీవల చాటుకుండు గురువయ్య, గిరి నగర్ కాలనీ పోరుమామిళ్ల, వారు 2022వ సంవత్సరంలో సదరు పొలము తనదంటూ తప్పుడు ధృవపత్రాలను సృష్టించి తనదంటూ ఆక్రమించడానికి తన అనుచరులతో కబ్జా చేయడానికి ప్రయత్నించడం జరిగింది. అనంతరం నేను రెవిన్యూ కోర్టులో ఆర్డీవో బద్వేల్ గారి దగ్గర విచారణకు కోరడం జరిగింది. ఆర్డీవో మాకు ఇద్దరికీ నోటీసులు. ఆర్ఓఆర్ కేస్ నెంబర్ 33/2022.ఇచ్చి రెండు సంవత్సరాలు పాటు విచారణ జరిపి పోరుమామిళ్ల రెవెన్యూ అధికారుల నుండి పూర్తి సమాచారాన్ని, అదేవిధంగా కడప డిసిసి కోఆపరేటివ్ బ్యాంకు వారి నుండి పూర్తి సమాచారాన్ని తీసుకొని నాకు సదరు పొలంపై బద్వేల్ ఆర్డీవో జడ్జిమెంట్ ఇచ్చి పూర్తి హక్కులు కల్పించి ఉన్నారు. సదరు చాటకొండు గురవయ్య తప్పుడు ధృవపత్రాలు సృష్టించి కుట్రపూరితంగా చేశాడని కాబట్టి తనపై చట్టపరమైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని తీర్పు ఇచ్చి ఉన్నారు. నేను కడప జిల్లా ఎస్పీని కూడా స్పందనలో క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరడం జరిగింది. సదరు విచారణలో చాటుకుండు గురవయ్య తప్పుడు ధృవ పత్రాలు సృష్టించినందున అతనిపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేయమని జడ్జిమెంట్ లో ఇచ్చి ఉన్నారు. సదరు కాపీని తాసిల్దారుకి జాయింట్ కలెక్టర్‌కి నాకు కూడా ఒక కాపీ ఇచ్చి ఉన్నారు. కావున ఇటువంటి తప్పుడు ధృవపత్రాలు సృష్టించిన చాటుకుండు గురవయ్య మరియు వారి అనుచరులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి భవిష్యత్తులో ఇలాంటి పనులు చేయకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా పోలీసులు, రెవెన్యూ వారిని కోరారు.

సర్పంచ్, ఎంపీటీసీకి పోటీ చేసే స్థాయి నాది కాదు

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు కడప రోడ్ లోని వైయస్సార్ సిపి కార్యాలయంలో గురువారం రెడ్యం వెంకటసుబ్బారెడ్డి విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో 42 సంవత్సరాలు సుదీర్ఘంగా పనిచేసినను తెలుగుదేశం పార్టీ కోసం ఎన్నో కేసులు పెట్టించుకుని జైలుకు పోయినను నా శ్వాస ఉన్నంతవరకు తెలుగుదేశం పార్టీలోనే ఉండాలను కున్నాను అలాంటి వ్యక్తిని ఈరోజు వైసీపీలోకి వచ్చా నంటే చంద్రబాబు నాయుడు చంద్రబాబు నాయుడు 12 సంవత్సరాలు క్రితం తెలుగుదేశం పార్టీలోకి వచ్చిన పుట్టా సుధాకర్ యాదవ్ మాటలు విని నన్ను రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శిగా ఉన్న పదవిని తొలగించిన చంద్రబాబు నాయుడును నేను విమర్శించక ఇంకెవరు విమర్శిస్తారు.సుధాకర్ యాదవ్ మా కుటుంబం అనేకసార్లు సర్పంచ్ ఎంపీటీసీ కెసి కెనాల్ డిస్ట్రిబ్యూటర్ సింగల్ విండో వంటి ఎన్నో ఎన్నికల్లో గెలిచాం నువ్వు నీ సొంత మండలం బ్రహ్మంగారి మఠంలో సుధాకర్ యాదవ్ కుటుంబం ఎంపీటీసీ గాని జెడ్పిటిసి కని ఇతర ఎన్నికల్లో గెలిచారా అలాంటిది నన్ను విమర్శించడం నీకు తగదు అన్నారు. రెండుసార్లు ఓడిపోయిన సుధాకర్ యాదవ్ మూడోసారి హ్యాట్రిక్ కొట్టబోతున్నాడు డబ్బులు లేకపోయినా నీతి నిజాయితీతో ఢీకొట్టే ధైర్యం ఉంది నాకు కాజీపేట మండలంలో ఎప్పుడూ మెజార్టీ తీసుకురాలేదు అన్నావ్ నీ సొంత మండలం బ్రహ్మంగారిమఠంలో మెజార్టీ తీసుకొచ్చిన దాకా రాలేదు ఏమన్నా ఉన్నాయా అని అన్నారు. ఈ సమావేశంలో మైదుకూరు పట్టణ అధ్యక్షుడు లింగన్న, వైసీ ఎంపీపీ రఘురాం రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ చాపల షరీఫ్ తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్: ప్రపంచ డౌన్ సిండ్రోమ్ దినం సందర్భంగా అల్ షిఫా కేంద్రంలో తల్లిదండ్రుల అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా అల్ షిఫా రఫీ మాట్లాడుతూ డౌన్ సిండ్రోమ్ అనేది క్రోమోజోమ్ సాధారణ పరిస్థితిలో వల్ల ఏర్పడుతుందని పేర్కొన్నారు. మానవ శరీరంలో 21 జతల క్రోమోజోములు కు అదనంగా ఒక క్రోమోజోమ్ ఉంటే డౌన్ సిండ్రోమ్ పుట్టే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. డౌన్ సిండ్రోమ్ భౌతిక లక్షణాలు చదునుగా ఉండే ముఖము, బాదం ఆకారంలో కళ్ళు, చిన్న మెడ, చిన్న చెవులు, నోటిలో నుంచి బయటికి వచ్చేలా ఉండే నాలుక, చిన్న చేతులు, కాళ్ళు, పిల్లలు, పెద్దలు ఎత్తు తక్కువగా ఉండడం వీరి ముఖ్య లక్షణాలు అన్నారు. వీరు 700 మంది శిశువులలో ఒకరికి సంభవిస్తుంది పేర్కొన్నారు. సాధారణంగా గర్భధారణ సమయం 35 సంవత్సరాల కంటే ఎక్కువ వయసు ఉన్న తల్లులకు డౌన్ సిండ్రోమ్ పిల్లలు జన్మిస్తారని తెలిపారు. గర్భధారణ సమయంలో జాగ్రత్తగా వహించవలని చెప్పారు. అలాగే వీలైనంతవరకూ మేనరికపు వివాహాల కు దూరంగా ఉండవలని పేర్కొన్నారు. మానసిక దివ్యాంగ పిల్లలలో డౌన్ సిండ్రోమ్ అనే లక్షణాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో డౌన్ సిండ్రోమ్ పిల్లలు, తల్లితండ్రులు, స్థానికులు పాల్గొన్నారు.

కడప లోక్‌సభ అభ్యర్థిగా షర్మిలమ్మ పోటీ చేయాలి

విశాలాంధ్ర-కడప కలెక్టోరేట్ : విజయవాడ ఆంధ్ర రత్న భవన్‌లో గురువారం కడప లోక్సభ నియోజకవర్గ పరిధిలో లోని కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డా.యన్.తులసి రెడ్డి, ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతం, కడప జిల్లా అధ్యక్షులు శ్రీరాములు, ఏపీసీసీ జిల్లా ఇంఛార్జి బాలాజీ మనోహర్, జిల్లాకు చెందిన ముఖ్య నాయకులందరూ పాల్గొన్నారు. కడప లోక్సభ కాంగ్రెస్ అభ్యర్థిత్వంపై నిర్మొహమాటంగా అభిప్రాయం చెప్పాలని షర్మిలమ్మ నాయకులను కోరారు. అందరూ తమతమ అభిప్రాయాలను తెలియజేశారు ప్రతిఒక్కరూ షర్మిలా రెడ్డి పోటీ చేయాలని అభిప్రాయ పడ్డారు. అందరి అభిప్రాయాలను కాంగ్రెస్ అధిష్టానవర్గం దృష్టికి తీసుకెళ్తానని, అధిష్టానవర్గం నిర్ణయమే తుది నిర్ణయం అని షర్మిలమ్మ తెలిపారు. జిల్లా నేతలందరూ అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి పనిచేయాలని షర్మిలమ్మ సూచించారు.

23 నుండి ఆదిబైరవేశ్వరస్వామి నూతన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలోని పందికుంట గ్రామం దేవరపల్లెలో 23 వ తేదీ శనివారం నుండి25 సోమవారం వరకు నూతనంగా నిర్మించిన ఆలయం నందు పునర్నిర్మాణం గావించిన శ్రీ ఆదిబైరవేశ్వరస్వామి నూతన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమము జరుగునని ఆలయ ఇలు కాపులు తెలిపారు. శనివారం ఉదయం నుండి గణపతి పూజ, దీపారాధన, పుణ్యాహవాచనము, ఆచార్య రుత్విక్‌కరణం పంచగవ్యము, తీర్థ సంగ్రహణ, కలశస్థాపన, యాగశాల ప్రవేశం తీర్థ, అంకురారోపణ ప్రతిష్ఠాపన, మహా గణపతి హోమము, నైవేద్యం, తీర్థ ప్రసాదం కార్యక్రమాలు. 24 ఆదివారం ఉదయం నుంచి ప్రాత:కాల పూజలు, వేద పారాయణం, యంత్రమూల మూర్తులకు మహాన్యాసపూర్వక రుద్రాభిషేకములు, నవగ్రహ హోమాలు, సుదర్శన హోమాలు గ్రామోత్సవం, పవిత్రమైన ధ్వజ స్తంభ ప్రతిష్ఠ, 25 సోమవారం యంత్ర ప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠ ప్రాణప్రతిష్ఠ అలంకారం, జ్వాలా దర్శనం, దర్పదర్శనం, గోదర్శనం, భక్తజన దర్శనం, తీర్థ ప్రసాద వినియోగం, అన్నదానం కార్యక్రమాలు జరుగునని భక్తులందరూ విగ్రహప్రతిష్ఠ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా ఇలు కాపులు తెలిపారు.

మానవత్వం పరిమళించేలా సేవలందించిన హెల్పింగ్ మైండ్స్

విశాలాంధ్ర-మదనపల్లి : పట్టణంలో చిత్తు కాగితాలు ఎరుకుంటూ భార్యా భర్తలు జీవనం సాగిస్తున్నారు. భార్య అనారోగ్యంతో మదనపల్లి జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. దహన సంస్కరాల కోసం వారి బంధువులు ఎవరు ముందుకు రాక పోవడంతో ఆమె భర్త తల్లడిల్లి పోయాడు.ఆత్మ బంధువులుగా మేమున్నాం అంటూ అతనికి ధైర్యం చెప్పి,దహన సంస్కరాలకు అయ్యే పూర్తి ఖర్చు భరించారు. అంబులెన్స్ మాట్లాడి హిందు సాంప్రదాయబద్దంగా ఆమె దహన సంస్కారాలను హెల్పింగ్ మైండ్స్ బృందం నిర్వహించింది. కరోనా విపత్కర పరిస్థితుల్లో సైతం కరోనాతో పోరాడుతూ తనువు చాలించిన 917 కరోనా మృతదేహలను వారి వారి మత సాంప్రదాయ బద్దంగా నిర్వహించిన హెల్పింగ్ మైండ్స్ బృందం. మహిళ దహన సంస్కారాల నిర్వహణలో హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబుబక్కర్ సిద్దిక్,సంస్థ సభ్యులు కిరణ్,ఇలియాజ్, పురుషోత్తం,సాంబ పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ డేటా సైన్స్‌లో ప్రతిభ కనబరిచిన మిట్స్ విద్యార్థులు

విశాలాంధ్ర-మదనపల్లి : మదనపల్లి ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లి నందు చదువుతున్న విద్యార్థులు కడప లోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన జాతీయ స్థాయి టెక్నికల్ సింపోసియంలో బి.టెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ డేటా సైన్స్ విభాగంలో మూడవ సంవత్సరము చదువుతున్న ఇంద్ర కుమార్ మరియు మాధవరావు లు " క్రాప్ రెకమెండేషన్ బేస్డ్ ఆన్ యెన్ పి కె వాల్యూస్ యూసింగ్ ర్యాండమ్ ఫారెస్ట్" అను అంశంపై పరిశోధన పత్ర పోటీలలో ప్రదర్శించి మొదటి బహుమతి పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ప్రశంస పత్రం, షీల్డ్‌ను అందుకున్నట్లు ఆయన అన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులను కరెస్పాండెంట్ డాక్టర్. యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ కుసుమ తదితరులు అభినందనలు తెలియజేశారు.

కర్ణాటక మద్యం తరలిస్తున్న ఇద్దరు అరెస్ట్..

విశాలాంధ్ర-మదనపల్లి : ద్విచక్ర వాహనంలో కర్ణాటక మద్యం అక్రమంగా తరలిస్తున్న ఇద్దరి నిద్దితులను మదనపల్లి తాలూకా పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టుకు సంబంధించి సీఐ ఎన్. శేఖర్ ఎస్ఐ లు వెంకటేష్, రవికుమార్ గురువారం మీడియాకు తెలిపారు. మదనపల్లి మండలం చికిల బైలుకు చెందిన నరసింహులు కుమారుడు మండెం నవీన్ (29), గంగరాజు కుమారుడు నాగనేని శ్రీనివాసులు(30) కర్ణాటక రాష్ట్రం నుంచి 7 కేసుల కర్ణాటక మద్యం ద్విచక్ర వాహనంలో తీసుకొని చీకలబైలుకు వస్తున్నట్లు ముందస్తు సమాచారం అందిందన్నారు. వెంటనే చీకలబైలు సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా బైక్ లో వస్తున్న మద్యం తరలిస్తున్న నిందితులు మేడిపల్లి అడవి మార్గంలో వెళుతు పట్టుబడ్డారని చెప్పారు. పట్టుబడిన వారి నుంచి కర్ణాటక మద్యం సీజ్ చేసి వారిని మదనపల్లి తాలూకా పోలీస్ స్టేషన్ కు తరలించి, విచారణ అనంతరం అక్రమ మద్యం తరలింపు పై కేసు నమోదు చేసి అరెస్టు చేసామని సీఐ తెలిపారు.

పిలిస్తే పలికే నేత షాజహాన్ బాషా: మాజీ సర్పంచ్ పఠాన్ ఖాదర్ ఖాన్

విశాలాంధ్ర-మదనపల్లి :పిలిస్తే పలికే నేతగా మదనపల్లె నియోజకవర్గంలోనే కాకుండా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పేరు ప్రఖ్యాతులు గాంచిన మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాష మదనపల్లె నియోజకవర్గం బిజెపి, టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థిగా తెలుగు దేశం పార్టీ అధిష్టానం ఎంపిక చేయడం గొప్ప విషయమని టిడిపి ముస్లిం మైనారిటీ నాయకులు, మాజీ సర్పంచ్ పఠాన్ ఖాదర్ ఖాన్ పేర్కొన్నారు.పలు సర్వేలు నిర్వహించిన అనంతరం ఖచ్చితంగా గెలిచే వ్యక్తి షాజహాన్ బాష అనే నిర్ధారణకు వచ్చిన చంద్రబాబు నాయుడు షాజహాన్ బాషకు అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారన్నారు. ఇప్పుటి నుండి మే13 వరకు షాజహాన్ బాష వెంట నడిచి అంతా తిరిగి గెలిపిస్తామని పఠాన్ ఖాదర్ ఖాన్ ప్రకటించారు. మదనపల్లె నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా ప్రతిఒక్కరూ ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.

ఎన్నికల నిబంధనలు పాటించాల్సిందే

విశాలాంధ్ర-రామసముద్రం :ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాల్సిందేనని తహసిల్దార్ శ్రీనివాసులు తెలిపారు. బిఎల్వోలతో సమావేశం నిర్వహించారు 37 మంది బిఎల్ఒ లకు ఐదు మంది సూపర్ వైజర్లు పనిచేస్తున్నారు చెప్పారు అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఎక్కడ ఏ ప్రభుత్వ ఉద్యోగి ఎన్నికల కమిషన్ ఆదేశాలు తూచా తప్పకుండా పాటించాల్సిందని తెల్పి చెప్పారు ప్రస్తుతం 90 క్రిమ్ వచ్చాయని వాటిని విచారణ చేసి పరిశీలిస్తామని తెలిపారు రావసముద్రం మండలంలో33 840 మంది ఓటర్లు ఉన్నట్టు చెప్పారు అందులో పురుషులు 16,867 మహిళలు 16973 ఉన్నట్లు పేర్కొన్నారు.

ఒక్క అవకాశం ఇవ్వండి..అభివృద్ధిని పరుగులు పెట్టిస్తా: నల్లారి కిషోర్

విశాలాంధ్ర-పీలేరు: ఒక్కసారి అవకాశం ఇవ్వండి గ్రామగ్రామాన అభివృద్ధిని పరుగులు పట్టిస్తానంటూ,తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిఅన్నారు.పీలేరు నియోజవర్గంలోని గండబోయిన పల్లి మెయిన్ రోడ్డులో టీడీపీ కార్యాలయం ప్రారంభించారు. ఎత్తా వాండ్లపల్లి,హరిజనవాడ, బీదవాండ్లపల్లి, గండబోయినపల్లి దిగువ, ఎగువమేకలవాండ్లపల్లి, కొత్తవాండ్లపల్లి, సౌట్ వంక, ఇట్లంవారిపల్లి, కొత్త కురవపల్లి,కంభం వారిపల్లెల్లో బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం కొనసాగించారు.ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని అప్పులతో కాకుండా అభివృద్ధిచేసి పెట్టుబడులు రప్పించి, ఉద్యోగాలు తెప్పించి, ఆదాయాన్ని సృష్టించి, ఆ ఆదాయంతోనే సంక్షేమ పథకాలు అందించడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం అన్నారు.తన చెల్లికే న్యాయం చేయలేని జగన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఇంకేం న్యాయం చేస్తాడని,విలువలు లేని వ్యక్తులు రాజకీయాలకు అనర్హులన్నారు. మూడు రాజధానుల పేరుతో రాష్ట్ర ప్రజలను నట్టేట ముంచారు. మూడు రాజధానులన్న ముచ్చటే కానీ ఒక్క ఇటుక అయినా పేర్చింది లేదని అన్నారు.టీడీపీ,జనసేన అధికారంలోకి రాగానే తల్లికి వందనం ద్వారా కుటుంబంలోని పాఠశాలకు పంపుతున్న ప్రతి విద్యార్థికి సంవత్స రానికి 15,000 ఇస్తుందన్నారు.గ్రామ గ్రామానికి రక్షిత నీటి పథకం ద్వారాతు ద్దిచేసిన కుళాయి నీటిని అమలుచేస్తాం. పేద,సామాన్య,మధ్య తరగతి కుటుంబాలను సంపన్నులను చేసే బాధ్యత టీడీపీ తీసుకుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో జనసేననాయకులు బెజవాడదినేష్, మార్కెట్ కమిటీ మాజీ చేర్మెన్ నిరంజన్ రెడ్డి,రాష్ట్ర రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు పులి సత్యనారాయణ రెడ్డి, మండల అధ్యక్షులు గుత్తం మల్లికార్జున రెడ్డి, మాజీ సర్పంచ్ రాజేంద్రా చారి, మార్కెట్ కమిటీ మాజీ వైస్చేర్మెన్ చంద్రమౌళి, శేషాద్రి రెడ్డి, కృష్ణా రెడ్డి, రమేష్, రమణారెడ్డి, గాంధీ పేట రమణ పివి నారాయణ, చంద్రా రెడ్డి, డిష్ బ్రదర్స్, షఫీ, సయ్యద్ బాష,రామకృష్ణ, ఆనంద కెవి రెడ్డి, శ్రీధర్ రెడ్డి.ప్రముఖ నాయకులు,టీడీపీ, జనసేన, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు నల్లారి అభిమానులు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఎన్నికల నియామవళిని ప్రతి ఒక్కరూ పాటించాలి

విశాలాంధ్ర-పీలేరు : ఎన్నికల నియామవళిని ప్రతి ఒక్కరు పాటించాలని అలాగే సార్వత్రిక ఎన్నికలపై అధికారులకు సమావేశం కూడా ఏర్పాటు చేశామని పీలేరు ఎంపీడీవో ఉపేంద్ర రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల నియామవలి గురించి మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ అధికారి ఎంపిడిఓ,పంచాయతీ కార్యదర్శుల వీఆర్వో లకు మరియు గ్రామ సచివాలయం సిబ్బందికి అందరికీ ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి ఎన్నికల ప్రవర్తనా నియామవలి ఎవరూ అతిక్రమించకూడదని 24ఐ7 విధులలో ఉండవలెనని తెలియజేసామని తెలిపారు.

సారా స్వాధీనం -అరెస్ట్

విశాలాంధ్ర-పీలేరు: సారా స్వాధీనంతో పాటు పీలేరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ.బి.శ్యాం ప్రసాద్, పరిధిలోని పీలేరు మండలంలో. పీలేరు స్పెషల్ ఎంఫోర్స్మెంట్ బ్యూరో సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ నరసయ్యలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పీలేరు మండలానికి చెందిన పచ్చారు మాకులపల్లి తండా గ్రామానికి చెందిన బుక్కే పర్శ నాయక్, బుక్కే శ్రీరాములు నాయక్ అనే వ్యక్తుల వద్ద నుండి ఒక్కొక్క వ్యక్తి వద్ద నుండి 10 లీటర్లు నాటసారాయి మొత్తం 20 లీటర్లు స్వాధీనం చేసుకుని మెజిస్ట్రేట్ వద్ద హాజరు పరచగా వారికి 15 రోజుల రిమాండ్ విధించారని తెలిపారు.ఈ దాడి లో పీలేరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ కానిస్టేబుల్ లు పాల్గొన్నారు.

నోరు శుభ్రత ఆరోగ్యానికి భద్రత-డాక్టర్ రమేష్ రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు: ఆరోగ్య సమస్యలు రాకుండ దంతాలు రక్షణ, నోటి శుభ్రతపై చిన్న వయస్సు నుంచే ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం అని, పిహెచ్‌సి తలుపుల ప్రధాన వైద్యాధికారి డాక్టర్ రమేష్ రెడ్డి సూచించారు. దంత, నోటి శుభ్రత ఆవశ్యకతను గుర్చి గురువారం పీలేరు మండలం తలుపుల ప్రైమరీ స్కూల్ పిల్లలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ వివరిస్తూ నోటి శుభ్రతకు రోజుకి రెండు సార్లు దంత ధవనం చేయాలని,రెండు నెలలు ఒకసారి బ్రష్ మార్చాలని,అవసరమైన చో తక్షణం డాక్టరును సంప్రదించాలన్నారు. లేనిచో నోరు, దంతాలు,చిగుళు,,దంతక్షయం,చిగుళ్ళవాపు తదితర సమస్యలు వస్తాయన్నారు. అనంతరం పిల్లలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రములో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య టీచర్స్ సిద్దరాజ, నజీర్, ఏ యన్ యం నాగవేణి సి హెచ్ ఓ కుముదా ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ

విశాలాంధ్ర-మదనపల్లి: బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ శంఖారావం సూపర్ సిక్స్ పథకాలను గుర్రంకొండ మాజీ సర్పంచ్ నౌషాద్ అహ్మద్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని 20 బూతులు ప్రతి ఇంటికి సూపర్ సిక్స్ పథకాలు ప్రచారం నిర్వహించారు.నవ్యాంధ్ర సంక్షేమం కోసం చంద్రబాబు మరోమారు రావాలని నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ షేక్ ఏజాస్ అహ్మద్, నక్క సతీష్ మౌలా ఆబిద్ ఏసన్న తన్వీర్ బాబ్జాన్ జమీరా సుబ్బన్న విజయ్ బిజెపి శ్రీనా పాల్గొన్నారు.

17 అసెంబ్లీ 4 పార్లమెంటు స్థానాల్లో వీసీకే పార్టీ పోటీ

విశాలాంధ్ర-మదనపల్లి :ఏపీలో జరుగుతున్న ఎన్నికల్లో 17 అసెంబ్లీ, 4 పార్లమెంటు స్థానాల్లో పోటీ చేసేందుకు వీసీకే పార్టీ అభ్యర్థులు సంసిద్ధంగా ఉన్నట్లు, ఆపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.టి.యం. శివప్రసాద్ ప్రకటనలో తెలియజేశారు. మదనపల్లె, రాయచోటి,కుప్పం,పలమనేరు,నగిరి,సత్యవేడు,చంద్రగిరి, కళ్యాణ దుర్గం,బాపట్ల,వేమూరు, తెనాలి, అమలాపురం, మండిపేట, చిలకలూరిపేట, సూళ్లూరుపేట, నందిగామ, నెల్లూరు అసెంబ్లీ నియోజకవర్గాల తోపాటు రాజంపేట, చిత్తూరు, తిరుపతి, నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గాల్లో తమ పార్టీ అభ్యర్థులు పోటీ చేసేందుకు సిద్ధమైనట్లు పేర్కొన్నారు. వీసీకే పార్టీ ఇండియా కూటమిలో భాగస్వామ్య పార్టీగా ఉన్నందున తమ పార్టీ పోటీ చేయదలచిన 17 అసెంబ్లీ, 4 పార్లమెంటు నియోజకవర్గాల జాబితాను వీసీకే పార్టీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ తిరుమావళవన్ ద్వారా ఏపీ కాంగ్రెస్ చీఫ్ వై. ఎస్. షర్మిలా రెడ్డికి అందజేయడం జరిగిందని, దీనిపై స్పష్టత రావాల్సివుందని తెలిపారు.

మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి వైసీపీలో చేరిక

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు నియోజకవర్గం లోని కేవీపల్లి మండలం తువ్వపల్లె పంచాయతీకి చెందిన మాజీ సర్పంచ్ చిరసాని వెంకట రమణారెడ్డి మాజీ ఎంపిటిసి జి.నర్సింలు వైసిపిలో చేరారు. గురువారం వాల్మీపురం లోని ఎమ్మెల్యే స్వగృహంలో చింతల రామచంద్రారెడ్డి సమక్షంలో టిడిపి నుంచి వైఎస్ఆర్సిపి లోకి చేరారు. ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి సాదర స్వాగతం పలి కారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ వెంకట రమణారెడ్డి మాట్లా డుతూ సీఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఎంతో ఆకర్షితులైనమని వైఎస్ఆర్సిపి తోనే కొనసాగుతామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ వెంకట రమణారెడ్డి సర్పంచ్ ఆనంద్ రెడ్డి మాజీ సర్పంచ్ ఆనంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాహనాలు తనిఖీ

విశాలాంధ్ర - సుండుపల్లె : ఎన్నికల విధుల్లో భాగంగా మండల కేంద్రమైన సుండుపల్లెలో ఎన్నికల తనిఖీ అధికారుల బృందం గురువారం తనిఖీలు నిర్వహించారు. సుండుపల్లెలోని బస్టాండ్ సమీపంలో రాయచోటి రోడ్ లో వాహనాలను అపి క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. తనీఖీలలో సుండుపల్లె, వీరబల్లే మండలాల టీం 1 బృందం లోని అధికారి, ఈ ఓ పీ ఆర్ డి సురేష్ బాబు, ఏ ఆర్ ఎస్ఐ లక్ష్మయ్య, హెడ్‌కానిస్టేబుల్ సుధాకర్ నాయక్, పాల్గొన్నారు.

యువకుడు ఆత్మహత్య

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మండలంలోని బిఎర్రగుడి పంచాయతీలోని కాపుపల్లెకు చెందిన దేరంగుల మహేష్ (22) అనే యువకుడు వివాహం చేయలేదని గురువారం తెల్లవారు జామున ఇంటిలో పైకప్పు కున్న కడ్డీకి చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ విష్ణువర్ధన్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. బి ఎర్రగుడి కాపుపల్లికి చెందిన మహేష్ డిగ్రీ చదువు పూర్తిచేసుకుని ఎన్.సి.సి లో పట్టా పొంది మిలట్రీకి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారని దీంతో ఇంతలోనే పెళ్లి విషయం గుర్తుకు వచ్చిందని తనకు పెళ్లి చేయాలని తల్లిదండ్రులను అడగగా తల్లిదండ్రులు పెద్దవాడికి అలాగే ఉంచి చిన్నవాడిని నీకు పెళ్లి ఎలా చేయాలని అన్నారని దీంతో మనస్థాపానికి గురైన మహేష్ తన ఇంటిలోని ఇంటి పైకప్పుకు ఉన్న కడ్డీకి చీరతో ఉరి వేసుకున్నారని దీంతో వెంటనే తన అన్న రమేష్ ఉదయాన్నే లేచి చూడగానే ఉరివేసుకొని వేలాడు తున్నాడని వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారని బంధువులు తెలిపారు. ఈ మేరకు మృతిని తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

..చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి) పైప్ లైన్ ద్వారా జలాలను మదనపల్లెకు తీసుకొచ్చే కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టడం జరిగిందని చెప్పారు. 30 ఏళ్లపాటు నీళ్ల సమస్య రాకుండా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. మదనపల్లె ప్రాంతంలో శాశ్వత నీటి సమస్య పరిష్కరించడమే నా లక్ష్యమని చెప్పారు. పుష్కలంగా నీళ్లు తీసుకు వచ్చిన తర్వాత మదనపల్లెలో పరిశ్రమలు తీసుకొస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా విద్యా, వైద్య, తాగు, సాగునీరు, రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యతనివ్వడం జరిగిందన్నారు. ఆరోగ్యవరం మెడికల్ కళాశాల ఏర్పాటుతో మదనపల్లె ఎంతో అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. తిరుపతి పట్టణం వెంకటేశ్వర స్వామి గుడితో పాటు, యూనివర్సిటీలు ఉండడం వల్లే అభివృద్ధి జరిగిందని గుర్తు చేశారు. బీటీ కళాశాలను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని, యూనివర్సిటీగా మార్చడం జరిగిందని చెప్పారు. ఒకప్పుడు నియోజకవర్గంలో 15 రోడ్లు మాత్రమే మంజూరు చేసే వారని, ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మదనపల్లె నియోజకవర్గంలో 232 రోడ్లు మంజూరు చేసి పనులు కూడా ప్రారంభమైనట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి వద్దకే పథకాలు,పింఛన్లు, వైద్యం అందుతుందని కొనియాడారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డిలు మాట్లాడారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డి, చిత్తూరు వైఎస్ఆర్సిపి పరిశీలకులు, ఏపీ యంఎస్ఎంఇ డైరెక్టర్, సర్పంచ్ ఆనంద పార్థసారథి, మున్సిపల్ వైస్ ఛైర్మన్లు జింకా వెంకటా చలపతి, నూర్ అజాం, వైఎస్ఆర్సిపి నాయకులు సాయి ప్రసాద్ రెడ్డి, వెలుగు చంద్ర, ఆర్.ఐ.రమణారెడ్డి, జడ్పిటిసి సిహెచ్ రామచంద్రారెడ్డి, అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్సిపి డాక్టర్ల విభాగం అధ్యక్షులు అనిల్ కుమార్ రెడ్డి, మండల కన్వీనర్లు దండు కరుణాకర్ రెడ్డి, నందకుమార్ రెడ్డి, సర్పంచులు మహేష్ బాబు, శరత్ రెడ్డి,పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబాలను పరామర్శించిన నారా భువనేశ్వరి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం "నిజం గెలవాలి" కార్యక్రమంలో భాగంగా పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ పరిధిలోని కొత్త వీధి, బలిజకోటలోని రెండు కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పైన తప్పుడు కేసులను బనాయించడం వలన పార్టీ కార్యకర్తలు మనస్థాపానికి గురై మృతి చెందారన్నారు. పార్టీ తరపున కుటుంబానికి అండగా ఉంటామని ఆమె భరోసా ఇచ్చారు. చంద్రబాబు నాయుడు పైన పెట్టిన కేసులను ఇప్పటి వరకు రుజువు చేయలేకపోయాయి అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పైన తప్పుడు కేసులు బనాయించి కొట్టించడం, చంపివేయడం చాలా చోట్ల జరుగుతుందన్నారు. రాష్టానికి రాజధాని లేకుండాచేసినా ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో ఓటు ద్వారా గద్దె దింపాలన్నారు. వైసీపీ ప్రభుత్వం గంజాయి, ఇసుక మాఫియా, భూకబ్జాలు, లిక్కర్ మాఫియా చేయడంలో ముందంజలో ఉందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ అభిరుద్ధి చెందడం చంద్రబాబుతోనే సాధ్యపడిందన్నారు. చంద్రబాబునాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారన్నారు. సచివాలయ వ్యవస్థను తాకట్టుపెట్టి లోన్లు తీసుకుని వివిధ పథకాలకు పంచినట్టుగా పంచి మరల వెనక్కి లాక్కుంటున్నారన్నారని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి కుటుంబంలో 18 ఏళ్ళు నిండిన మహిళలకు "స్త్రీనిధి" కింద నెలకు 1500 రూపాయలను నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తామన్నారు. తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికీ ఏడాదికి రూ.15 వేల సాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువ నాయకులు రితీష్ రెడ్డి, మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్, టిడిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సిద్ధవటంలో ఘన స్వాగతం: సిద్ధవటం మండలం జంగాలపల్లె గ్రామపంచాయతీ కమ్మపాలెం వీరాంజనేయ స్వామి గుడి వద్ద నిజం గెలవాలి కార్యక్రమానికి రోడ్డు మార్గాన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి కి తెలుగుదేశం పార్టీ రాజంపేట నియోజకవర్గ యువ నేత దారపునేని రాజా నాయుడు ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఆ ప్రాంత మహిళలు శాలువతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజంపేట నియోజకవర్గ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గం లో నందలూరు ఒంటిమిట్ట సిద్ధవటం మండలాల్లో నారా భువనేశ్వర్ కి ఘన స్వాగతం పలికిన కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు చేశారు. యువ నేత రాజనాయుడు మాట్లా డుతూ రాజంపేట నియోజ క వర్గంలో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధిస్తుందని ముఖ్యంగా యువత, మహి ళలు ఉత్సాహం చూస్తుంటే ఎన్డీఏ ప్రభుత్వం ఘన విజయం సాధిస్తుం దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు చలమయ్య యాదవ్ ఒంటిమిట్ట మాజీ ఎంపీపీ ప్రతినిధి లక్ష్మీనారాయణ రాజంపేట పార్లమెంట్ కార్యదర్శి నాగ మునిరెడ్డి బజాజ్ షోరూం అధినేత అయ్యప్ప నాయుడు తెలుగు యువత కార్యదర్శి నాగభూషణం బీసీ సెల్ కార్యదర్శి రాజశేఖర్ యాదవ్ సర్పంచ్ ప్రతినిధి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

రైల్వేకోడూరులో: తెలుగుదేశంపార్టీ జాతీ య అధ్యక్షులు ప్రధాన ప్రతిపక్షం నాయకులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి కి టిడిపి సీనియర్ నాయకులు కస్తూరి విశ్వనాథ నాయుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వరనాయుడు అద్వర్యంలో ఘన స్వాగతం పలికారు. నిజం గెలవాలి యాత్రలో భాగంగా గురువారం తిరుపతి నుండి కడప కు వెలుతూ కోడూరు టిడిపి కార్యాలయంలోకి వెళ్లి కార్యకర్తలను నాయకులను మహిళలను అప్యాయంగా పలకరించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును తట్టుకోలేక మరణించిన కుటుంబాలను కలవడానికి వచ్చానన్నారు. ప్రజలకు అండగా ఉంటాం భయపడవద్దు అని భరోసా ఇచ్చారు. టిడిపి కార్యకర్తలు నాయకులు మహిళలు అబిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఇంటింటికి వెళ్లి పథకాలపై చైతన్యం తీసుకురావాలి : ఛైర్మెన్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఇంటింటికి వెళ్లి అప్యాయంగా పలకరించి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి చైతన్యం తీసుకోవాలని అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ జెఏసి జిల్లా కో ఆర్డినేటర్ పంజం సుకుమార్ రెడ్డి వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు అదేశాల మేరకు గురువారం సాయంత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ తో సమయం లబిచిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కొరముట్ల శ్రీనివాసులు గెలుపు కోసం, అత్యధిక మెజా రిటీ కోసం అందరం కలిసి సమన్వయంతో కష్టపడదామన్నారు. పార్టీ కార్యకర్తలకు నాయకులకు దిశానిర్దేశం చేశారు. బస్సు యాత్రను కూడ విజయవంతం చేయ దానికి అన్ని రకాలుగా సిద్దం కావాలని పిలుపునిచ్చారు. సిద్దం సభల తరహాలోనే చారిత్రాత్మకం కావాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జెడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ, సర్పంచి బుడిగి శివయ్య, ఉపసర్పంచ్ తోట శివసాయి, పట్టణ అధ్యక్షులు సిహెచ్ రమేష్ బాబు, గునిశెట్టి రమేష్‌బాబు, మాజీ జడ్పీటీసీ మారెళ్ల రాజేశ్వరి, కొప్పుల శంకరయ్య, కె.ప్రసాద్, కసరం అరుణ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, బూత్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

మగ్గాల కార్మికులతో ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా

విశాలాంధ్ర -మదనపల్లి : పట్టణంలోని నీరుగట్టు వారిపల్లి నందుగల మగ్గాల కార్మికులతో ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ భాష సమావేశం అయ్యారు.. చేనేత మగ్గాల కార్మికుల ఆహ్వానం మేరకు గురువారం నీరు గట్టు వారి పల్లికి షాజహాన్ భాష తన అనుచరులతో కలిసి వెళ్లారు. ఆయనకు పార్టీ కార్యకర్తలు, నాయకులు, చేనేత కార్మికులు, పూలమాలతో ఘన స్వాగతం పలికారు. ఏ ఎన్నికల్లో టిడిపి పార్టీ గెలుపు కోసం పనిచేస్తామని చేనేత కార్మికులు ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ భాషకు తెలిపారు.. వారి మాటలు విన్న షాజహాన్ భాష హర్షం వ్యక్తం చేశారు... ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ భాష,రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్, జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు, నవీన్ చౌదరి,లను పూలమాలతో ఘనంగా సత్కరించారు.. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మండల పరిధిలోని కస్తూరాజుగారి పల్లి కస్పాలో భర్త వేధింపులు తాళలేక వివాహిత బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన వెలుగులోకి వచ్చింది. ఎస్ఐ విష్ణువర్ధన్ కథనం మేరకు కస్తూరాజుగారి పల్లికి చెందిన ప్రసాద్‌తో ఒంటేరు లక్ష్మీదేవి అలియాస్ మాధవి 2011వ సంవత్సరం వివాహం అయింది. వీరికి ముగ్గురు సంతానం కలరు. నిత్యం శారీరకంగా, మానసికంగా వేధించేవాడని భర్త వేధింపులు భరించలేక లక్ష్మీదేవి బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నది అని మృతురాలు సోదరుడు రవిశంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఆయన తెలిపారు.

సీఎం జగన్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం :ఎమ్మెల్యే

విశాలాంధ్ర-మైలవరం : రాష్ట్ర అభివృద్ధి సీఎం జగన్ తోనే సాధ్యపడుతుందని జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఉద యం మండలంలోని దొమ్మరానంద్యాల గ్రామంలో ఇంటిం టి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ములోని పేద, బడుగు బలహీన వర్గాలకు చెందిన వారి అభివృద్ధి కీ సీఎం కృషి చేశారని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయం వ్యవస్థ దేశానికే ఆదర్శం అని అన్నారు. నవరత్నాలు పథకం ద్వారా అర్హులైన ప్రతి ఇంటికి వాలంటీర్ ద్వారా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్ కే చెందుతుందని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా అందరికి చేరుతున్నాయని అందుకే ఓర్వలేక ప్రతిపక్ష నేత సీఎం జగన్ పై విమర్శలు చేస్తున్నాయని ఆరోపించారు.సీఎం, కడప పార్లమెంట్ సభ్యులు అవినాష్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. రానున్న ఎన్నికలలో ఎంపీగా అవినాష్ రెడ్డి నీ, నన్ను రెండవసారి ఎమ్మెల్యే గా గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు చంద్రమౌళి, మండల చిన్నకొమెర్ల సర్పంచ్ జగదీష్ రెడ్డి, నాయకులు మహేశ్వర రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, వినయ్ కుమార్ రెడ్డి, రామాంజనేయ యాదవ్ ,నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

ఉపాధి కూలీల సంఖ్య పెంచడంలో అధికారుల నిర్లక్ష్యం

గతంలో 6000మంది, ప్రస్తుతం 1800

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని గ్రామ పంచాయతీలలో ఉన్న గ్రామాల వారీగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీలు సంఖ్య పెంచాలని జిల్లా అధికారులు ఆదేశాలు ఇచ్చిన బ్రహ్మంగారి మఠం ఉపాధి హామీ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గతంలో ఉపాధి హామీ పథకం ద్వారా ఈ మండలంలో 6000కు పైగా కూలీలు ఉండేవారని ప్రస్తుతం 14సచివాలయాల్లో 1800మంది కూలీలు ఉన్నారని, విధుల్లోకి వచ్చామా పోయామా అని ఉపాధి కూలీల సమస్యలు ఏ మాత్రం పట్టించుకోకపోవడం వేసవిలో తాగడానికి నీళ్లు రవాణాకు ఏర్పాట్లు చేసేవారని ఉపాధి కూలీలపైన ఈ అధికారులు ఎందుకు నిర్లక్ష్యమని సంబంధించిన జిల్లా అధికారులు మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ సమస్యలపై అధికారులు దృష్టి పెట్టి రాబోయే వేసవి కాలంలో ఉపాధి సంఖ్య పెంచే విశయంలో అధికారుల నిర్లక్ష్యం ధోరణి మాను కోవాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మొక్కలు నాటాలని అధికారులు దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోకపోవడం జిల్లా బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, కస్తూరి బాలికల పాఠశాల. అంబేద్కర్ న్యూ గురుకుల పాఠశాల ప్రభుత్వమే మొక్కలు నాటాలని పచ్చదనాన్ని పెంపొందించాలని మొక్కలు నాటే విశయం లో అధికారులు నిర్వహిస్తున్నారని పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో కూడ కార్యాలయంలో అధికారులకు తెలియజేయడం జరిగిందని సమస్యలు పరిష్కరించే విశయంలో అధికారులు నిర్లక్ష్య ధోరణి మానుకోవాలని పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఉర్దూ పాఠశాలలో హోమియోపతి వైద్య శిబిరం



విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక అప్పయపల్లె ప్రాథమిక ఉర్దూ పాఠశాలలో గురువారం హోమియోపతి వైద్య శిబిరం నిర్వహించారు. ప్రభుత్వ హోమియోపతి వైద్యుడు షాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో హోమియోపతి మందులపై చిన్నారులకు అవగాహన కల్పించారు. ఈ వేసవికాలంలో వడదెబ్బ వడదెబ్బ తగలకుండా, ఆరోగ్యంగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చెప్పారు. హోమియోపతి మందు పంపిణీ కార్యక్రమాని నిర్వహించారు.

ప్రజల నుండి అపూర్వ స్పందన

వైస్ చైర్మెన్ బంగారురెడ్డి

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: ఎన్నికల ప్రచారంలో భాగంగా మున్సిపల్ పరిధిలోని 41వ వార్డులో ప్రజల నుండి అపూర్వ స్పందన లభించిందని మున్సిపల్ వైస్‌చైర్మెన్ బంగారు రెడ్డి పేర్కొన్నారు. 41వ వార్డులో ఎన్నికల ప్రచారం అనంతరం కౌన్సిలర్ గంజికుంట రామలక్షుమ్మ స్వగృహం వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సంధర్బంగా వైస్‌చైర్మెన్ బంగారు రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాల వల్ల ప్రతి ఇల్లు లబ్ది చేకూరిందన్నారు. అందుకే వార్డులోని ప్రజలు వైసీపీ ప్రభుత్వం పట్ల మరింత సానుభూతి వారి అభిమానం మాపై చూపారన్నారు. 41వ వార్డులో రూ.28కోట్లు సంక్షేమం ద్వారా నేరుగా మహిళల అకౌంటులో జమ అయిందన్నారు. అలాగే రూ.1కోటి వెచ్చించి అభివృద్ధి పనులు చేశామన్నారు. ఈ వార్డులో 420ఇళ్లు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పెద్దాయన వరదరాజుల రెడ్డిని కించపరిచే విధంగా మాట్లాడటం లేదని, 5సార్లు ఎమ్మెల్యేగా ఉన్న హయాంలో ప్రొద్దుటూరు అభివృద్ధి చేయని ఆయన ప్రస్తుతం తనను గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు రాచమల్లు రాఘవేంద్రారెడ్డి, కౌన్సిలర్ గంజికుంట రామలక్షుమ్మ, రాముడు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

శ్రేణులతో ఇన్‌ఛార్జి సమాలోచనలు

చిన్నారికి 'భూపేష్' ఆశీస్సులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ బాధ్యులు, ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో శ్రేణులతో సమావేశమై చర్చిం చారు. మే 13న జరగనున్న ఎన్నికల నేపథ్యంలో అనుసరిం చాల్సిన వ్యూహంపై వారు సమాలోచనలు చేశారు. ఈ సంద ర్భంగా స్థానిక అంజన మ్మ-హరి దంపతుల కుమారుడైన కలికి భగవాన్ అనే చిన్నారిని భూపేష్ ఆశీర్వదించారు. చిన్నారి 5వ పుట్టిన రోజు సందర్భాన్ని పురస్కరించుకొని భూపేష్ శుభాకాంక్షలు చెప్పడంతో పాటు సదరు చిన్నారితో కరచాలనం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భూపేష్ బద్వేల్‌లో నారా భువనేశ్వరి సారధ్యంలో జరిగిన నిజం గెలవాలి కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రసాద్ బాబుకు శుభాకాంక్షలు వెల్లువ

విశాలాంధ్ర- గాలివీడు : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక నూతన కార్యదర్శిగా ఎంపికైన సుగవాసి ప్రసాద్ బాబుకు గాలివీడు టీడీపీ యువ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. గురువారం సుగవాసి కార్యాల యంలో పలువురు టీడీపీ యువనాయకులు పుష్పగుచ్చా లు అందించి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజాక్షేత్రంలో అనునిత్యం ప్రజాసమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్న ప్రజానాయకుడు ప్రసాద్ బాబు భవిష్యత్తులో మరిన్ని పద వులు అలంకరించాలి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొంగ వెంకటేశ్వర్లు,గుడిపల్లి కరుణాకర్ రెడ్డి, గాండ్లపల్లి శివ, మండెం శివశంకర్, పసుపులేటి సత్యనారాయణ, మురుగు నాగేశ్వర్ నాయుడు, నరసింహా నాయుడు, దేవపట్ల జనార్దన్,రామాంజులు నాయుడు, అన్నమయ్య జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు సి.మల్లికార్జున పాల్గొన్నారు.

కడప జిల్లాలో అంతిమ విజయం మాదే: కాంగ్రెస్

విశాలాంధ్ర-వేంపల్లె: ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డిల ఆధ్వర్యంలో మేనెలలో జరుగబోవు ఎన్నికలల్లో కడప జిల్లాలో అన్ని స్థానాలు కైవశం చేసుకుంటామని, అంతిమ విసయం మాదేనని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బీగాల రామకృష్ణ, బిసి సెల్ అధ్యక్షుడు ఉత్తన్న, నామా వినయ్‌లు పేర్కొన్నారు. వేంపల్లెలో గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ కడప లోక్‌సభ నుంచి తమ పార్టీ అభ్యర్థిగా షర్మిలారెడ్డి పోటీ చేయడం జిల్లా ప్రజలు హర్షిస్తున్నార న్నారు. షర్మిలారెడ్డి నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ లో రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ఘన విజయం సాధిస్తుందన్నారు. మళ్లీ కాంగ్రెస్‌పార్టీకి పూర్వపు రోజులు వస్తున్నందుకు తాము ఎంతో సంతోషిస్తున్నామన్నారు. పదేళ్ల వనవాసం పూర్తి చేసుకున్న కాంగ్రెస్‌పార్టీకి అన్ని శుభశకునాలు కలుగుతున్నాయన్నారు. ఒకప్పుడు కాంగ్రెస్‌కు కంచుకోటగా పేరు గాంచిన కడప జిల్లా నేడు అదే తరహాలో జిల్లా ప్రజలు మరోసారి కాంగ్రెస్‌కు పట్టకట్ట సున్నారని తెలిపాట. విభజన అనంతరం రాష్ట్రంలో సరైనా పాలన లేనందున ఆంధ్రప్రదేశ్ వెనుకబాటుతనాన్ని ఎదుర్కొంటుందన్నారు. 2014 లో అధికారం చేపట్టిన టిడిపి ,2019లో అధికారం చేపట్టిన వైసీపీ రెండు ప్రభుత్వాలు విభజన అంశాల గురించి ప్రస్తావించలేదన్నారు. ప్రధాని మోదీ చేతిలో బిజెపి, టిడిపి, జనసేన, వైసీపీలు కీలు బొమ్మలుగా మారాయన్నారు. విభజన అంశాలు నెరవేర్చే శక్తి కాంగ్రెస్‌కే ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా, పోలవరం, రాజధాని నిర్మాణం, విశాఖ-చెన్నై పారిశ్రామి కారిడార్, రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లా అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ, కడపకు సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కుపరిశ్రమ ఏర్పాటు వీటితో పాటు మరిన్ని విభజన అంశాలు నెరవేరుతాయన్నారు. ఇవే కాకుండా ఇందిరమ్మ అభయం పథకం కింద ప్రతి పేద కుటుంబానికి నెలకు రూ.5వేలు ఆర్థికసాయం, అలాగే రూ.3లక్షల వరకు వ్యవసాయ రుణమాఫీ, వంట గ్యాస్ సిలెండరు రూ.500 లకు మరిన్ని సంక్షేమ పథకాలు అమల వుతాయన్నారు. కాంగ్రెస్‌పార్టీ ప్రవేశపెట్టనున్న మేనిపెస్టోకు దేశవ్యాప్తంగా ఆదరణ లభిస్తోందన్నారు. పాంచ్ న్యాయ్ అన్ని వర్గాల ప్రజలకు అభయహస్తం అందిస్తుందన్నారు. దేశంలో మోదీ, రాష్ట్రంలో జగన్ పాలన పట్ల ప్రజలు వ్యతిరేకిస్తున్నారన్నారు. దీంతో దేశంలోనూ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ గాలి బలంగా వీస్తోందన్నారు. రాబోవు ఎన్నిల్లో కడప జిల్లాలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం, ఈ దఫా పులివెందులలో కూడా కాంగ్రెస్ విజయం సాధించడం తథ్యమన్నారు. ప్రజలు కూడా ఒక్కసారి పునరాలోచించి కాంగ్రెస్‌ను గెలిపించాలని వారు కోరారు.

నారా భువనేశ్వరికి ఘన స్వాగతం

విశాలాంధ్ర -రాజంపేట: నిజం గెలవాలి" కార్యక్రమంలో భాగంగా తిరుపతి నుంచి బద్వేలు వెళుతున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి సతీమణి నారా భువనేశ్వరి గారికి రాజంపేట చేరుకోగానే తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ముస్లిం మైనారిటీ మహిళలు హాజరై శ్రీమతి నారా భువనేశ్వరి గారికి ఘన స్వాగతం పలికారు. ఈసంద ర్భంగా నారా భువనేశ్వరి గారు ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టాలని,మహిళల అభ్యున్నతి కోసం అప్పుడూ ఇప్పుడూ తెలుగు దేశం పార్టీ అండగా ఉంటుందని నారా భువనేశ్వరి మహిళలకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో పలువురు తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీనరసింహస్వామి కల్యాణం

విశాలాంధ్ర-తొండూరు: తొండూరు మండలం తొండూరు గ్రామ సమీపంలో వెలసిన శ్రీ నవ నరసింహ సహిత లక్ష్మి నరసింహ స్వామి కల్యాణం గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. చతుర్ద వార్షికోత్సవం పురస్కరించుకుని ఆలయ అర్చకులు రమణయ్య శాస్త్రి ఆధ్వర్యంలో రాజ గోపుర శిఖర కళశ ప్రతిష్ట మహోత్సవం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వేకువ జామునే రాజగోపుర శిఖర కళశ ప్రతిష్ట మహోత్సవంతో పాటు నీరజ మంత్రపుష్ప తీర్థప్రసాద స్వామి వారి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. మధ్యాహ్నం అన్నప్రసాద సంతర్పణ భూమి రెడ్డి వెంకట నారాయణమ్మ, కీర్తిశేషులు భూమిరెడ్డి వెంకటరెడ్డి, వారి కుమారులు బివి చంద్రబాబురెడ్డి, బివి నారాయణమ్మ, బివి సుబ్బారెడ్డి, బివి ప్రమీల, బివి లక్ష్మిరెడ్డి, బీవీ లత, బి.వి మదన్మోహన్ రెడ్డి, బివి మహాలక్ష్మి, బివి ప్రహ్లాద రెడ్డి, బివి లత, బివి కిరణ్ రెడ్డి, బివి మమత, ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందుగా స్వామి వారి కళ్యాణాన్ని తిలకించేందుకు చుట్టు పక్కల గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం అన్నప్రసాదాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. బివిఎస్ఆర్ ట్రాన్స్‌పోర్ట్ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు.